


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 89

మంగళవారం | 23 జనవరి 2024 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ త్రయోదశి రా.8.50, ఆర్ద్ర సా.6.37 వర్జ్యం ఉ.1.31 నుండి 3.10 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.35 వరకు తిరిగి రా.10.52 నుంచి 11.44 వరకు




# 25లోగా ఎన్నికలతో సంబంధం ఉన్న అధికారులను బదిలీ చేయండి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఒకే ప్రాంతంలో మూడేళ్ళు సర్వీసు పూర్తి చేసుకునే ఎన్నికల విధులతో సంబంధం ఉండే అధికారులు, సిబ్బందిని ఈనెల 25వ తేదీ లోగా బదిలీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల భర్తీ, బదిలీలు తదితర అంశాలపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆయన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా సహా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా రానున్న ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లాల్లో వచ్చే జూన్ నాటికి ఒకే ప్రాంతంలో మూడేళ్ళ సర్వీసు పూర్తి చేసుకునే ఎన్నికల విధులతో సంబంధం ఉండే అధికారులు సిబ్బంది అందరినీ ఈనెల 25 లోగా తప్పని సరిగా బదిలీ చేయాలని ఆయా శాఖల అధికారులకు సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన కనీస సౌకర్యాలు ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులైన ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేందుకు వీలుగా ఏర్పాటు చేయాల్సిన ర్యాంపులు వంటి సౌకర్యాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి,విద్యా తదితర శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా నియంత్రణతో పాటు పటిష్ట నిఘాకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ చెక్కు పోస్టుల ఏర్పాటును తక్షణం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి పోలీస్,స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.

# అయోధ్యకు మన రాముడొచ్చేశాడు

● వైభవంగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం ● స్వాతంత్ర్యం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం ● ఎన్నో అడ్డంకులు ఎదురయినా చివరకు న్యాయమే గెలిచింది ● ఎన్నో ఏళ్ల నిరీక్షణ, ఎన్నో పోరాటాల తర్వాత దివ్యమందిరానికి రాముడు ● శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం ● ఇది మన విజయానికే కాదు.. వినయానికి కూడా సూచిక ● భావోద్వేగ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ



అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో బాలరాముడు కొలువుదీరాడు. సోమవారం మధ్యాహ్నం రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవం అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. జై సియా రామ్ అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. మన రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు.

కొత్త కాలచక్రానికి ప్రతీక..

పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఈ రోజు రామ భక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారు. ఎన్నో బలిదానాలు, పోరాటాలు, త్యాగాల తర్వాత మన రాముడు మళ్లీ అయోధ్యకు వచ్చాడు. ఈ శుభ గడియల్లో ప్రజలందరికీ కృాఎతజ్ఞతలు తెలుపుతున్నా. ఈ కార్యం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నా. జనవరి 22, 2024.. ఇది కేవలం తేదీ మాత్రమే కాదు. కొత్త కాలచక్రానికి ప్రతీక. ఈ సమయానికి పరిపూర్ణ దివ్యత్వం ఉంది. కొన్ని వందల ఏళ్ల తర్వాత కూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశాం. ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారమైంది. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ రోజు దేశమంతా దీపావళి జరుపుకుంటోంది. ఈ రాత్రి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలి అని మోదీ పిలుపునిచ్చారు. ఈ సమయంలో రాముడి గొప్పదనాన్ని ప్రస్తావించారు ప్రధాని మోదీ. రాముడే ఈ దేశ విశ్వాసం అని ఆయన పాతాలే దేశానికి చట్టంగా మారిందని వెల్లడించారు. ఈ దేశ గర్వం, గౌరవం అన్నీ రాముడే అంటూ కీర్తించారు. అలాంటి రాముడికి తగ్గ స్థానం ఇస్తే ఆ ప్రభావం మన దేశంపై వేల ఏళ్ల పాటు నిలిచి ఉంటుందని తేల్చి చెప్పారు. ఈ రామ మందిరం జాతిని మొత్తం మేల్కొల్పుతుంది. భారత దేశ విశ్వాసం, పునాది, గర్వం, గౌరవం..అన్నీ శ్రీరామ చంద్రుడే. మన భరత జాతి కీర్తి వెలుగొందింది ఆయన వల్లే. ఆయన చెప్పిందే మన దేశం అనుసరిస్తున్న చట్టం. ఆయనకు తగిన గౌరవం ఇస్తే ఆ కటాక్షం, ప్రభావం మన దేశంపై శతాబ్దాలు మాత్రమే కాదు..వేలాది సంవత్సరాలు ఉంటుందిఅని అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ

**రాముడు వివాదం కాదు.. సమాధానం**

రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, కానీ, చివరకు న్యాయమే గెలిచించిందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు న్యాయవ్యవస్థకు కృాఎతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించా. రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించా. ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళ నాడులోని రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నా. సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించా. ఈ క్షణం దేశ ప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనం. అన్ని భాషల్లోనూ రామాయణాన్ని విన్నానని వెల్లడించారు. భాష ఏదైనా రాముడిపై భక్తి మాత్రం ఒకటే అని స్పష్టం చేశారు. రాముడు వివాదం కాదని, ఎన్నో ప్రశ్నలకు సమాధానం అని తేల్చి చెప్పారు. ఎన్నో ఏళ్ల పోరాటాలు, బలిదానాల తరవాత ఈ అపురూప ఘట్టం ఆవిష్కృాఎతమైందని చెప్పారు. రాముడు అయోధ్య వీడినప్పుడు ప్రజలు కేవలం 14 ఏళ్ల పాటు మాత్రమే ఆయనకు దూరమయ్యారని, కానీ ఇప్పుడు భారతీయులు వందల ఏళ్ల పాటు రాముడి దూరమైపోయారని అన్నారు. ఇది మన విజయానికే కాదు.. వినయానికి కూడా సూచిక. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థం చేసుకోలేకపోయారు. రామనామం ఈ దేశ ప్రజల కంకణంలో నిండి ఉంది. మన దేశ సంస్కృాఎతి కట్టుబాట్లకు రాముడే మూలం. ఆయన ఆదర్శం, విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యం. ఇది విగ్రహ ప్రాణ ప్రతిష్ఠే కాదు.. మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ. రాముడు వివాదం కాదు సమాధానం. రాముడు అగ్ని కాదు.. వెలుగు. రాముడే భారత్ ఆధారం. ఆయనే భారత్ విధానం. రాముడే నిత్యం.. ఆయనే నిరంతరం. రాముడే విశ్వం.. ఆయనే విశ్వాత్మ అని మోదీ కొనియాడారు.

**త్రేతాయుగంలో ఉన్నట్లుగా ఉంది: ఆదిత్యనాథ్**

అంతకుముందు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రసంగించారు. 500 ఏళ్ల కల నెరవేరింది. అనుకున్న చోటే రామాలయం నిర్మించాం. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ఈ అద్భుత ఘట్టం సాకారమైంది. ఈ ఆనందాన్ని నేను మాటల్లో వర్ణించలేను. ఈ క్షణం కోసం దేశమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసింది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారింది. త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. అయోధ్య ప్రపంచ సాంస్కృాఎతిక రాజధానిగా వర్ధిల్లుతుంది. మోదీ దూరదృాఎష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైంది. అయోధ్యకు పూర్వవైభవం తెచ్చేందుకు రూ. వందల కోట్లు కేటాయించారు. రాముడు మనకు ఓర్పు బోధించారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకను తిలకించిన ఈ తరం ఎంతో అదృాఎష్టవంతులు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుంది. ఇందులో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు అని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.



# ఏపీ ఓటర్ల తుది జాబితా విడుదల




అమరావతి : వచ్చే సాధారణ ఎన్నికల కోసం ఏపీ ఓటర్ల తుది జాబితా విడుదలైంది. సోమవారం ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. సీఈవోఆంధ్ర.ఎన్ఐసీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫైనల్ ఎస్ఎస్ఆర్ 2024 పేరుతో తుది ఓటర్ల జాబితాను ఈసీ ప్రచురించింది. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్నికల సంఘం పబ్లిష్ చేసింది. నియోజకవర్గాల వారీగా పీడీఎఫ్ ఫైళ్ళను ఈసీ అప్‌లోడ్ చేసింది. గత ఏడాది అక్టోబర్ 27న విడుదలైన ముసాయిదా జాబితాపై అనేక విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. జీరో డోర్ నెంబర్‌తో ఓట్లు, డూప్లికేట్ ఓట్లపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. వీటిని దృాఎష్టిలో పెట్టుకొని తుది ఓటర్ జాబితాలో మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. తుది జాబితాలో కూడా తప్పులు దొర్లితే అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయో అని ఆందోళన నెలకొంది. తిరుపతి ఉప ఎన్నికల్లో ఓటరు గుర్తింపు కార్డులను డౌన్లోడ్ చేసి నకిలీ కార్డులు సృాఎష్టించడంపై ఈసీ సీరియస్ అయిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటికే ఓ ఐఏఎస్ అధికారితో పాటు, మరికొంత మంది అధికారులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఈ క్రమంలో తుది వాటర్లో జాబితాలో తప్పులు వస్తే తమపై ఎలాంటి చర్యలు ఉంటాయో అని జాబితా రూపకల్పనలో ఉన్న ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కోడికత్తి కేసు నిందితుడి బెయిల్ పిటిషన్‌పై అత్యవసర విచారణ



అమరావతి.... కోడి కత్తితో సీఎం జగన్ పై దాడి చేసిన కేసులో నిందితుడు అయిన జనపల్లి శ్రీనివాసరావు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరగనుంది. శ్రీనివాసరావు బెయిల్ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని సమతా సైనిక దళ్ పిటిషన్ వేసింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోడి కత్తి శ్రీను పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్ సోమవారం ఉదయం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోడి కత్తి దాడి కేసులో ఐదేళ్లుగా శ్రీనుకు బెయిల్ రావడంలేదని.. ఆయన జైల్లోనే మగ్గిపోతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో సీఎం జగన్ కోర్టుకు వచ్చి చెప్పేలా ఆదేశాలివ్వాలని కోరారు. అంతేకాదు శ్రీను కుటుంబ సభ్యుల దీక్ష సందర్భంగా జరిగిన పరిణామాలను కోర్టుకు వివరించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణకు హైకోర్టు అనుమతించింది. పిటిషన్‌పై ధర్మాసనం మంగళవారం విచారించనుంది. జస్టిస్ దుర్గాప్రసాద్ ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్టులో కోడి కత్తితో శ్రీను దాడి చేశారు. ఈ దాడిలో జగన్ భుజంపై గాయమైంది. చికిత్స పొందడంతో ఆయనకు అయిన గాయం మానిపోయింది. అయితే ఈ కేసులో శ్రీనును పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయనకు బెయిల్ రావడంలేదు. ఇటీవల ఈ కేసులో సీఎం జగన్ సాక్ష్యం చెప్పాలని కోర్టు ఆదేశించింది. అయితే ఏదో ఒక కారణంతో సీఎం జగన్ కోర్టుకు వెళ్లడంలేదు. దీంతో శ్రీను కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరికి మద్దతు పెరుగుతోంది. శ్రీను తల్లి, సోదరుడిని కలిసిన సైనిక్ దళ్ అధ్యక్షుడు , ప్రముఖ న్యాయవాది పాలేటి మహేశ్ సంఘీభావం ప్రకటించారు. విశాఖ సెంట్రల్ జైలులో కోడికత్తి శ్రీను నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఆయనతో లీగల్ ఇంటర్వ్యూకు కోర్టు అనుమతి ఇచ్చింది. లీగల్ ఇంటర్వ్యూకి శీను చేతుల మీద మోసుకొచ్చారు. ఆయన నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. ఆరోగ్యం క్షీణించినా దీక్ష కొనసాగిస్తానని శ్రీను లాయర్లకు చెప్పారు.

# రాహుల్‌ని ఆలయంలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్న అధికారులు

● గుడిలోకి ఎవరు వెళ్లాలనేది ప్రధాని మోదీ నిర్ణయిస్తారా ● మండిపడిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ● ప్రస్తుతం అస్సాంలో భారత్ జోడో న్యాయ యాత్ర పర్యటన ● హైబోరాగావ్‌లో హై డ్రామా



న్యూఢిల్లీ.... భారత్ జోడో న్యాయ యాత్ర లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ( ) ప్రస్తుతం అస్సాంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నగావ్ జిల్లాలోని బతద్రవ సత్ర ఆలయాన్ని సందర్శించకుండా అధికారులు అడ్డుకున్నారు.ఈ నేపథ్యంలో అస్సాంలోని హైబోరాగావ్‌లో హై డ్రామా నెలకొంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ.. తనను అడ్డుకోవడానికి గల కారణమేంటని సిబ్బందిని ప్రశ్నించారు.

గుడిలోకి ఎవరు ప్రవేశించాలనేది ఇప్పుడు ప్రధాని మోదీ నిర్ణయిస్తున్నారని విమర్శలు చేశారు. మేం ఆలయాన్ని దర్శించుకోవాలనుకున్నాం. ఇక్కడకు రాకూడనంత నేరం నేనేమీ చేశాను..? మేం ఇక్కడకు వచ్చింది ప్రార్థించడానికి.. ఎలాంటి సమస్యలు సృాఎష్టించడానికి కాదు అని రాహుల్ మీడియాతో మాట్లాడారు.

గాంధీని, ఇతర కాంగ్రెస్ నాయకులను హైబోరాగావ్‌లో ఆపారు మరియు ముందుకు వెళ్లనివ్వలేదు. మాజీ కాంగ్రెస్ చీఫ్ సోమవారం తన భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించడానికి ముందు స్థానిక దేవతకు పూజలు చేయవలసి ఉంది. గాంధీకి ఆలయ దర్శనానికి అనుమతి నిరాకరించడాన్ని నిరసిస్తూ మహిళా కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ మాజీ చీఫ్ కూడా పాల్గొన్నారు. అయితే గాంధీ ఆలయ దర్శనానికి మధ్యాహ్నం 3 గంటలకు మాత్రమే అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు. రాహుల్ గాంధీ ఆలయాన్ని సందర్శించకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను ప్రశ్నించారు. ఆలయాన్ని ఎవరు ఎప్పుడు సందర్శించాలో ప్రధాని మోదీ ఇప్పుడు నిర్ణయిస్తారా అని గాంధీ అన్నారు. మేము ఎటువంటి సమస్యలను సృాఎష్టించకూడదనుకుంటున్నాము, కేవలం ఆలయంలో ప్రార్థన చేయనివ్వండని రాహుల్ గాంధీ పోలీసు అధికారులకు చెప్పారు.

శ్రీశ్రీశ్రీ శంకర్‌దేవ్‌సత్రం ఆలయం చుట్టూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, భారీ పోలీసు బలగాలను మోహరించి, రహదారుల దిగ్బంధనం అమలులో ఉంది. స్థానిక ఎంపీ మరియు ఎమ్మెల్యే మినహా, ఆలయ స్థలం నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైబోరాగావ్ దాటి వెళ్లడానికి కాంగ్రెస్ నాయకులెవరూ అనుమతించబడలేదు. హైబోరాగావ్ దాటి వెళ్లేందుకు మీడియా బృాఎందాన్ని కూడా అనుమతించలేదు. కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ లాల్జీ దేశాయ్ మాట్లాడుతూ ఆలయంలో ప్రార్థనలు చేసుకోవడానికి ప్రధాని, అస్సాం ముఖ్యమంత్రి అనుమతించకపోవడం సిగ్గుచేటని అన్నారు.

ఇది దారుణం.. దేశంలో ఎవరు ఏ సమయంలో నమాజు చేయాలో ప్రధాని నిర్ణయించడం దురదృాఎష్టకరమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి పూజ చేసేంత వరకు (అయోధ్యలో), ఎవరినీ ఎక్కడా ప్రార్థన చేయడానికి అనుమతించరు అని దేశాయ్ పేర్కొన్నారు. ఇక్కడ 'లోక్తంత్రం' (ప్రజాస్వామ్యం) లేదు, ప్రజలు దేవాలయాలలో ఎప్పుడు ప్రార్థనలు చేయాలనేది ప్రభుత్వమే నిర్ణయిస్తుందని ఆయన అన్నారు.

తన యాత్ర మార్గంపై ఒకసారి పునరాలోచించుకోవాలని ఆదివారం రాహుల్‌ను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కోరారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ ఉండటంతో ఘర్షణలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ అభ్యర్థన చేశారు. అస్సాంలోని 17 జిల్లాల మీదుగా 833 కి.మీ. మేర జనవరి 25 వరకు రాహుల్ యాత్ర కొనసాగనుంది. బతద్రవ సత్ర.. శ్రీమంత శంకరదేవ జన్మస్థలం. ఆయన 15 శతాబ్దానికి చెందిన సాధువు.

# చంద్రబాబు చివరి అస్త్రం షర్మిల



నరసన్నపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : చంద్రబాబు చివరి అస్త్రం షర్మిలేనని, వైఎస్ అభిమానుల ఓట్లు చీలితే తనకు కొంతైనా కలిసొస్తుందని బాబు భావిస్తున్నారన్నారని, రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదనే వాస్తవాన్ని షర్మిల గుర్తించాలని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృాఎష్ణ దాస్ హితవు పలికారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతల స్వీకరణ సందర్భంగా షర్మిల చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా షర్మిలపై సంచలన ఆరోపణలు చేశారు. చంద్రబాబును ఎలా సీఎం చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. అందుకే ఆయన వర్గం మీడియా షర్మిలను భుజాలకెత్తుకుందన్నారు.

కాంగ్రెస్ గురించి షర్మిలకు ఏం తెలుసనీ, వైఎస్ మరణాంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెట్టలేదా? ఏపీని అడ్డగోలుగా విభజించింది కాంగ్రెస్ పార్టీ కాదా? అని ప్రశ్నించారు. అడ్డగోలుగా విభజన చేసినందుకు కాంగ్రెస్ ఏపీలో అంపశయ్యపై ఉందన్నారు. గతంలో ఏపీలో నోటా కంటే కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు వచ్చాయనీ గుర్తు చేశారు. తెలంగాణ నుంచి ఏపీకి హఠాత్తుగా షర్మిల ఎందుకు షిఫ్ట్ అయ్యారో చెప్పాలన్నారు. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ బిల్డప్ ఇచ్చి ఇప్పుడు అదే నోటితో జగన్ రెడ్డి అని సంబోధించడం ఎలాంటి నైతికత? అని ప్రశ్నించారు.



# బీజేపీ ఒక మతతత్వ పార్టీ : షర్మిల

● మతం పేరుతో చిచ్చుపెట్టి ఆ మంటలతో చలి కాచుకోవడమే బీజేపీకి తెలిసిన మంత్రం ● టీడీపీ, వైసీపీ బీజేపీకి తొత్తులుగా మారాయి ● బీజేపీ ఏది చెబితే అందుకు ఎంపీలంతా గంగిరెద్దుల్లా తలలు ఊపుతున్నారు ● వైసీపీ,టీడీపీకి ఓట్లు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లే ● రాష్ట్రానికి బీజేపీ ఏమి చేసిందో టీడీపీ, వైసీపీ సమాధానం చెప్పాలి ● బీజేపీతో దోస్తీ కోసం చంద్రబాబు, జగన్ రెడ్డి పోలవరాన్ని తాకట్టు పెట్టారు ● ఆంధ్ర రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు నేను రెడీ...మీరు రెడీనా? ● ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని,మతం పేరుతో చిచ్చుపెట్టి ఆ మంటలతో చలి కాచుకోవడమే బీజేపీకి తెలిసిన మంత్రమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడ నగరంలోని పోరంకి ఆహ్వానం కళ్యాణ మండపంలో ఆమె ఏపీసీసీ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ... రాజశేఖరరెడ్డి బిడ్డను నమ్మి సోనియా, రాహుల్, ఖర్గే లు తనకు ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించడం గర్వకారణంగా ఉందన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు సార్లు ఆంధ్ర ప్రదేశ్ కి పీసీసీ గా పనిచేయడంతో పాటు రెండు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచారని గుర్తు చేశారు. అదే పీసీసీ పదవిని, ఇంతటి బాధ్యతను వైఎస్సార్ బిడ్డను నమ్మి కాంగ్రెస్ పార్టీ పెద్దలందరూ నమ్మి ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. ఇంత నమ్మకాన్ని తనపై ఉంచినందుకు చేతులు జోడించి కృాఎతజ్ఞతలు తెలిపారు. గత ఐదు ఏళ్లుగా ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉందని, అంతకు ముందు టీడీపీ అధికారంలో ఉందన్నారు. ఈ పదేళ్లలో అభివృాఎద్ధి జరిగిందా అంటే ఎక్కడా లేదన్నారు. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్రానికి ఉన్న అప్పులు లక్ష కోట్లు అన్నారు.టీడీపీ అప్పులు రెండు లక్షలు కోట్లు కాగా జగన్ రెడ్డి చేసిన అప్పులు మూడు లక్షల కోట్లు అని గుర్తు చేశారు. అన్ని అప్పులు కలిపితే రాష్ట్రం నెత్తిన సుమారు పది లక్షల కోట్లు అప్పులు అన్నారు. ఇంత అప్పులు చేశారు..ఇన్ని డబ్బులు తెచ్చారని, అయితే అభివృాఎద్ధి బూతద్దం పెట్టి చూసినా ఎక్కడా కనపడదన్నారు. రాజధాని ఉందా..? రాజధాని కట్టగలిగారా ? అని ప్రశ్నించారు.ఆంధ్ర రాష్ట్రానికి కనీసం ఒక్క మెట్రో కూడా లేదని, పదేళ్లలో కనీసం పది కొత్త పెద్ద పరిశ్రమలు కూడా రాలేదన్నారు. పరిశ్రమలు వస్తె మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చేవన్నారు. కనీసం ఆంధ్రలో రోడ్లు వేసేందుకు కూడా డబ్బులు లేవన్నారు.ఎక్కడ చూసినా ఇసుక మాఫియా,ఎక్కడ చూసినా మైనింగ్ మాఫియా, మద్యం మాఫియాలేనని విమర్శించారు.దోచుకోవడం దాచుకోవడం ఇదే పని అని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ ఇచ్చి పదేళ్లు దాటినా ప్రత్యేక హోదా లేదన్నారు.ప్రత్యేక హోదా వచ్చి ఉంటే ఉద్యోగాలు వచ్చేవని, పరిశ్రమలు వచ్చేవన్నారు. హోదా రాలేదు అనడం కంటే పాలకులు తేలేక పోయారు అనడం కరెక్ట్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి హోదా ఇవ్వడం ద్వారా రెండు వేల కొత్త పరిశ్రమలు వచ్చాయని, హిమాచల్ ప్రదేశ్ లో హోదా ఇవ్వడం ద్వారా పది వేల కొత్త పరిశ్రమలు వచ్చాయని గుర్తు చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లు హోదా ఇస్తామని అంటే బీజేపీ పదేళ్లు ఇవ్వాలని ఊదర గొట్టారని, పదేళ్లు కాదు పదిహేనేళ్లు హోదా కావాలని చంద్రబాబు అన్నాడని గుర్తు చేశారు. అందుకే బీజేపీ తో చంద్రబాబు పొత్తు పెట్టుకుని మోడీ క్యాబినెట్ లో మంత్రి పదవులు తీసుకున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక హోదా పక్కన పెట్టి ఉద్యమం చేసే వాళ్ళ మీద కేసులు పెట్టారనన్నారు. ఇక జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం రోజు హోదా అన్నాడని,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రంపై జగన్ రెడ్డి అవిశ్వాసం పెడతానని ప్రకటించారన్నారు. టిడిపి మద్దతు ఇస్తే మూకుమ్మడి గా రాజీనామాలు చేస్తే ఎందుకు రాదు హోదా అన్నాడన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ఒక్కసారి కూడా ఉద్యమం చేయలేదన్నారు.

స్వలాభం కోసం రాష్ట్ర ప్రయోజనాలను వైసీపీ తాకట్టు పెట్టిందన్నారు.ప్రత్యేక హోదా కాదు కదా.. కనీసం ఒక్క ప్యాకేజీ కూడా లేదన్నారు. ఈ పాపం ముమ్మాటికీ చంద్రబాబు ది..జగన్ రెడ్డి దేనన్నారు. స్వలాభం కోసం రెండు పార్టీలు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాయని దుయ్యబట్టారు. ఇక రాజధాని అమరావతి అని చంద్రబాబు అన్నాడని, సింగపూర్ చేస్తానని చెప్పి త్రీడీ గ్రాఫిక్స్ చూపించారన్నారు.ఇక జగన్ రెడ్డి గారు మూడు రాజధానులు అన్నాడని, మూడు కాదు కదా ఒక్క రాజధాని కూడా లేదన్నారు. మన రాజధాని ఏది అంటే మనకే తెలియదన్నారు. ఇదేనా చంద్రబాబు, జగన్ రెడ్డి సాధించిన అభివృాఎద్ధి అని ప్రశ్నించారు.పోలవరం ప్రాజెక్ట్ ను ప్రారంబించింది వైఎస్సార్ అని, ఆయన హయాంలో కుడి ఎడమ కాలువలు పూర్తి చేశాడన్నారు. వైఎస్సార్ చనిపోయాక ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. బీజేపీ తో దోస్తీ కోసం చంద్రబాబు పోలవరాన్ని తాకట్టు పెట్టాడని,ఇటు జగన్ రెడ్డి సైతం బీజేపీ తో దోస్తీ కోసం పోలవరాన్ని తాకట్టు పెట్టారన్నారు.బీజేపీ అధికారంలో పదేళ్లు ఉండి ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందని, రెండుకోట్ల ఉద్యోగాలలో మన ఆంధ్ర కి ఎన్ని ఉద్యోగాలు వచ్చాయని ప్రశ్నించారు.కొత్త ఉద్యోగాలు కాదు కదా..ఉన్న ఉద్యోగాలు ఊడి పోయే పరిస్థితి నెలకొందన్నారు. ఆంధ్రలో ఒక లక్ష ఉద్యోగాలు కూడా బీజేపీ ఇవ్వలేక పోయిందన్నారు. దేశంలో బీజేపీ పదేళ్లుగా అధికారంలో ఉంటూ రైతులను మోసం చేసిందన్నారు.అప్పు లేని రైతు దేశంలో ఎక్కడా లేదన్నారు.స్విస్ బ్యాంక్ నుంచి డబ్బు వెనక్కు తెచ్చి రైతుల అకౌంట్ లో వేస్తం అని బీజేపీ ప్రకటించిందని, ఒక్క రైతు అకౌంట్ లో అయినా డబ్బులు పడ్డాయా ? అని ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని బీజేపీ మోసం చేస్తుంటే టీడీపీ,వైసీపీ ఎందుకు తొత్తులుగా మారాయనన్నారు. రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీ లు బీజేపీ చెప్పు చేతల్లో ఉన్నారని,ప్రజలు బీజేపీ కి ఓటు వేయక పోయినా... టిడిపి,వైసీపీ ఎంపీ లు బీజేపీ గుప్పిట్లో ఉన్నారన్నారు.




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 23 జనవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 89
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ త్రయోదశి రా.8.50, ఆర్ద్ర సా.6.37 వర్జ్యం ఉ.1.31 నుండి 3.10 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.35 వరకు తిరిగి రా.10.52 నుంచి 11.44 వరకు

# మన అయోధ్యకు రాముడొచ్చాడు



- వైభవంగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం
- స్వాతంత్య్రం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం
- ఎన్నో అడ్డంకులు ఎదురయినా చివరకు న్యాయమే గెలిచింది
- ఎన్నో ఏళ్ల నిరీక్షణ, ఎన్నో పోరాటాల తరువాత దివ్యమందిరానికి రాముడు
- శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం
- ఇది మన విజయానికే కాదు, వినయానికి కూడా సూచిక
- భావోద్వేగ ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ

2 లో

ఉత్తర్రపదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో బాలరాముడు కొలువుదీరాడు. సోమవారం మధ్యాహ్నం రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవం అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. జై సియా రామ్ అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. మన రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాహుల్‌ని ఆలయంలోకి వెళ్లకుండా
# అడ్డుకున్న అధికారులు

- గుడిలోకి ఎవరు వెళ్లాలనేది ప్రధాని మోడీ నిర్ణయిస్తారా
- మండిపడిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ
- ప్రస్తుతం అస్సాంలో భారత్ జోడో న్యాయ యాత్ర పర్యటన
- హైబోరాగావ్‌లో హై డ్రామా


2 లో

భారత్ జోడో న్యాయ యాత్ర లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ( ) ప్రస్తుతం అస్సాంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నగావ్ జిల్లాలోని బతద్రవ సత్ర ఆలయాన్ని సందర్శించకుండా అధికారులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అస్సాంలోని హైబోరాగావ్‌లో హై డ్రామా నెలకొంది.

## పిచ్చి పాలకుడు అంగన్వాడీలపై ప్రతాపం చూపిస్తున్నాడు


7 లో

- అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వం
- ఎస్మా గడువు ముగియడంతో అంగన్వాడీల తొలగింపు
- జగన్‌కు మతిభ్రమించిందన్న లోకేశ్
- తాను వదిలిన బాణం తనవైపే వస్తుండడంతో ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని లోకేష్ ఎద్దేవా

## భారతీయ జనతా పార్టీ
# మతతత్వ పార్టీ

- మతం పేరుతో చిచ్చుపెట్టి ఆ మంటలతో చలి కాచుకోవడమే బీజేపీకి తెలిసిన మంత్రం
- టీడీపీ, వైసీపీ బీజేపీకి తొత్తులుగా మారాయి
- ఆంధ్ర రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు నేను రెడీ...మీరు రెడీనా?
- ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల


2 లో

బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని,మతం పేరుతో చిచ్చుపెట్టి ఆ మంటలతో చలి కాచుకోవడమే బీజేపీకి తెలిసిన మంత్రమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. విజయవాడ నగరంలోని పోరంకి ఆహ్వానం కళ్యాణ మండపంలో ఆమె ఏపీసీసీ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## అంతా ఇంతే!




మూడోసారి కూడా ఇక మీరే వచ్చేస్తారని చెపుతున్నట్టుంది సార్

## తెలంగాణలో
# పెట్టుబడుల స్పీడ్

- హై కమాండ్ ప్రశంస
- ఢిల్లీ పెద్దల ప్రోత్సాహంతో ద్విగుణీకృత ఉత్సాహంలో రేవంత్ రెడ్డి


9 లో

ముఖ్యమంత్రి కాగానే పరిపాలన పరంగా వడివడిగా సముచితమైన నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభినందించింది. దావోస్ పర్యటన ద్వారా ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద మంచి మార్కులే కొట్టేశారు. ఈ మేరకు దావోస్ లండన్ దుబాయిలలో విజయవంతంగా పర్యటించి హైదరాబాదుకు తిరిగి వచ్చిన రేవంత్ రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం అభినందించారని పార్టీ వర్గాల కథనం.

## ఓటమికి కారణం సమన్వయ లోపం


6 లో

- అభూత కల్పనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- ఇచ్చిన హామీలకు పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోంది
- మేము ఇంకా మొదలు పెట్టలేదు.. తట్టుకోలేరు
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## అంగన్వాడీల తొలగింపు
# తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన అంగన్వాడీలు
- అర్ధరాత్రి దీక్షను భగ్నం చేసిన పోలీసులు
- ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగడం దారుణమన్న చంద్రబాబు

ఛలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, విజయవాడ ధర్నాచౌక్ వద్ద అర్ధరాత్రి వేళ అంగన్వాడీల దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అంగన్వాడీలను అక్కడ్నించి బలవంతంగా తరలించారు. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పందించారు.


7 లో

ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలే కాదు కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పైనే గంపెడు ఆశలు పెట్టుకున్నారు.గత రెండు దశాబ్దాలుగా నయా బానిసత్వం లో మగ్గుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆశలన్ని ఇప్పుడు కొత్త ప్రభుత్వం పైనే ఉన్నాయి. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆశలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పైనే. దేశవ్యాప్తంగా 2001-2002 సంవత్సరంలో సర్వ శిక్ష అభియాన్ ప్రారంభము కాగా, 2018లో దాన్ని సమగ్ర శిక్ష అభియాన్ గా మార్చారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో ఎపిఒలు,సిస్టం ఎనాలసిస్టులు,టెక్నికల్ పర్సన్లు, ఆపరేటర్లు, డీఎల్ఎంటిలు, మెసెంజర్లు పనిచేస్తున్నారు. మండల స్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఆర్పీలు,డేటాఎంట్రీ ఆపరేటర్లు,మెసెంజర్లు పని చేస్తున్నారు.క్లస్టర్ స్థాయిలో సిఆర్పీలు పనిచేస్తున్నారు. పాఠశాలస్థాయిలో పిటిఐలు(ఆర్ట్,పి.ఈటీలు,వర్కర్లు)కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్లు, వాచ్ ఉమెన్లు,స్వీపర్లు మరియు వంట వారు పనిచేస్తున్నారు. కె.జి.బి.వి/యు.ఆర్. యస్ లో ఎస్.ఒలు, పీజీసిఆర్టీలు,సిఆర్టీలు,పిఈటిలు,ఎఎన్ఎం లు,అకౌంటెంట్లు,క్రాఫ్ట్ టీచర్లు పని చేస్తున్నారు.మన రాష్ట్రంలో 2005-2006లో కేజీబీవీలు ప్రారంభించబడ్డాయి. అంటే గత 18 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా 475 కే జి బి వి పాఠశాలల్లో సుమారు 13 వేల బోధన,బోధనేతర సిబ్బంది నియామకమై పని చేస్తున్నారు. ప్రస్తుతం సమగ్రశిక్ష అభియాన్ లో భాగంగా ప్రభుత్వ,లోకల్ బాడీ ఉపాధ్యాయుల వలె జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలో రోస్టర్,మెరిట్,రూల్

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారించేనా?

ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా నియామకం అవుతు,వారి పర్యవేక్షణలోనే పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమింపబడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే వేతనాలు పొందుతున్నారు.కాబట్టి రెగ్యులర్ చేయాలనే వారి డిమాండ్ న్యాయబద్ధమైనదే. రాష్ట్రంలో ఉన్న ఇతర ఆశ్రమ పాఠశాలలతో పోల్చితే కే జీ బి వి ఉపాధ్యాయుల వేతనాలు చాలా తక్కువ.రెగ్యులర్ ఉపాధ్యాయుల కంటే మంచి ఫలితాలు సాధిస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయుల మినిమం బేసిక్ పే తో పోలిస్తే సగం జీతం కూడా కేజీబి వి ఉపాధ్యాయులకు లేదు. వార్డెన్ లేకపోవడం వల్ల వారంలో ఒక రోజు తప్పనిసరిగా మరియు ఆదివారాల్లో,పండుగ రోజుల్లో రాత్రి డ్యూటీ చేయాల్సివస్తుంది.చాలా కాలంగా మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరుతున్నప్పటికీ,గత పీ ఆర్ సి కమిషన్ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని సిఫారసు చేసినప్పటికీ 30 శాతం జీతాలు మాత్రమే పెంచారు.మినిమం టైం స్కేల్ ప్రస్తావనే రాలేదు.ఇతర కాంట్రాక్ట్ అధ్యాపక,ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులర్ చేశారు.మిగిలిన వారికి టైం స్కేల్ ఇస్తున్నారు.కానీ ఎంతో కష్టపడి బాలిక అక్షరాస్యతకు కృషి చేస్తున్నా కే జీ బి వి ఉపాధ్యాయునియులను మరిచారు.

2004 సంవత్సరం నుంచి అంటే సుమారు 19 సంవత్సరాలుగా మండల వనరుల కేంద్రంలో సీ,సీ,ఒలు కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్నారు.గత 17 సంవత్సరాలుగా భవిత కేంద్రాలలో ప్రత్యేక ఉపాధ్యాయులు(ఐఈఆర్పిలు)ఇప్పటికీ కాంట్రాక్టు ప్రాతిపదికనే పనిచేస్తున్నారు.గత 15 సంవత్సరాలుగా సిఆర్పిలు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారు.గత 15 సంవత్సరాలుగా ఎమ్ ఐ యెస్ కోఆర్డినేటర్లు ఎంఆర్సి పరిదిలో కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్నారు.గత 15 సంవత్సరాలుగా మెసెంజర్స్ కూడా ఎంఆర్సి పరిధిలో కాంట్రాక్ట్ పద్ధతిలోనే పనిచేస్తున్నారు. పాఠశాల స్థాయిలో పీటీఐఎస్ లు, డి,ఈ,ఓ కార్యాలయంలో ఏపీఓలు ,సిస్టం అనాలసిస్టులు ,డి పీ ఓ ఆపరేటర్లు, అటెండర్లు సమగ్ర శిక్ష అభియాన్ లో భాగంగా సుమారు 27000 మంది ఉద్యోగ,ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్దరిలోనే పని చేస్తూన్నారు.చాలిచాలని వేతనాలతో జీవితాలు కొనసాగిస్తున్నారు.

సమగ్ర శిక్ష విభాగంలో స్పెషల్ ఆఫీసర్స్ 32500 వేతనానికి,పీజీసీఆర్టీలు 30000వేతనానికి,సీఆర్టీలు 26000 వేతనానికె,సీఆర్పిలు,ఎమ్ ఐ యెస్ కోఆర్డినేటర్లు,ప్రత్యేక ఒప్పంద ఉద్యోగులు 19500 వేతనానికె,డేటా ఎంట్రీ ఆపరేటర్లు పిఈటీలు 15000వేతనానికి,మెసెంజర్స్ 12000వేతనానికి, ఎన్ ఎమ్‌లు 14500 వేతనానికె, క్రాఫ్ట్ టీచర్లు,కంప్యూటర్ టీచర్లు,అకౌంట్టెంట్లు, వాచ్ ఉమెండ్లు,వర్కర్లు, స్కావిజర్లు అతి తక్కువ వేతనానికే గత పదిహేను, పద్దెనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్నారు.అయినప్పటికీ వారికి ఉద్యోగ భద్రత లేదు, పే ప్రోటక్షన్ లేదు. గ్రూప్ లైఫ్ ఇన్సూరన్స్ లేదు,ప్రావిెంట్ ఫండ్ లేదు, ట్రావెలింగ్ అలవెన్స్ లేవు.ప్రభుత్వ సీమ్ కార్డులు లేవు.తెలంగాణ పల్లెల్లో బాలికల చదువుకు బంగారు బాటలు వేస్తున్నది సమగ్ర శిక్ష అభియాన్ లో భాగమైన కేజీబీవీ ఉపాధ్యాయనీయులు.తెలంగాణ గ్రామాల్లో దివ్యాంగులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నది సమగ్ర శిక్ష అభియాన్ లో భాగమైన ఒప్పంద ప్రత్యేక ఉపాధ్యాయులు (ఐ.ఈ.ఆర్.పిలు).ప్రాథమిక స్థాయి విద్యా సమాచారాన్ని జిల్లాకు చేరవేయలన్న ,జిల్లా స్థాయి విద్యా సమాచారాన్ని ప్రాథమిక స్థాయికి చేరవేయలన్న సమగ్ర శిక్ష అభియాన్ లో పని చేస్తున్న సీఆర్పీలు, ఎమ్ ఐ యెస్ కోఆర్డినేటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లదే కీలకపాత్ర.ఇంతటి సేవలందిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగ,ఉపాధ్యాయులకు కానిస వేతనం ఇవ్వక పోవడం శోచనియం.కొత్త కాంగ్రెస్ ప్రభుత్వమైనా ముందుగా మినిమం టైం స్కేల్ ఇచ్చి,వారి సర్వీస్ రెగ్యులరైజేషన్ దిశగా ఆలోచించాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి
గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# భారత్ - మాల్దీవుల సత్సంబంధాలు దేశ భద్రతకు అనివార్యం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

■ మాల్దీవులతో వ్యూహాత్మక సంబంధాల కొనసాగింపు ముఖ్యం ■ లక్షద్వీప్‌ను మల్దీవులతో పోల్చడం వివాదానికి ప్రధానం ■ మాల్దీవుల మంత్రులు భారత్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు ■ అనుచిత వ్యాఖ్యలకు స్పందించిన భారత ప్రముఖులు ■ దిద్దుబాటు చర్యలను చేపట్టిన మయిజ్జూ ప్రభుత్వం ■ నోరుజారిన మంత్రులను బర్తరఫ్/సస్పెండ్ చేసిన సర్కారు

ప్రపంచ దేశాల్లో 2వ అతి చిన్న దేశమైన మాల్దీవుల ఆర్థిక వ్యవస్థలో మూడో వంతు పర్యాటక రంగం నుంచే వస్తున్నదని, గత ఏడాది మాల్దీవుల్లో పర్యటించిన విదేశీయుల్లో భారతీయులే అధికమని తెలుసుకోవాలి. హిందూ మహాసముద్రం మధ్యలో ఉన్న 1200 పగడపు దీవులతో మాలే రాజధాని అయిన మాల్దీవుల దేశంలో దాదాపు 6 లక్షల జనాభా మాత్రమే ఉన్నది. ఆహారం, మౌళిక సదుపాయాలు, నిర్మాణాలు, విద్య, వైద్యం టెక్నాలజీల కోసం పొరుగు దేశమైన భారత్ మీదనే ఆధారపడుతూ వస్తున్నది. దేశ ఆదాయంలో 80 శాతం వరకు టూరిజం ద్వారానే లభిస్తున్నది. 2022లో 2.41 లక్షల మంది, 2023లో 2 లక్షలకు పైగా భారతీయ పర్యాటకులు మాల్దీవులను సందర్శించారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి చిట్టి మాల్దీవుల ద్వీపాల సముదాయ సముద్ర తీరాల్లో వెయ్యికి పైగా రిసార్టులు నిర్మించడం జరిగింది. బీచ్ ప్రాంతాల్లో హెూటల్స్, రిస్టారెంట్లు, వాటర్ స్పోర్ట్స్ సదుపాయాలు కల్పించడం కనీస బాధ్యతగా ప్రభుత్వాలు భావించాలి.

కొద్ది రోజుల క్రితం మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షద్వీప్‌లో చేసిన పర్యటన సందర్భంగా లక్షద్వీప్ సహజ అందాలు, బీచ్‌లు పర్యాటకులకు స్వర్గధామం అంటూ స్కూబా డైవింగ్, బీచ్‌ల అందాలను ఆవిష్కరించే విధంగా కొన్ని ఆకర్షణీయ అద్భుత వీడియోలు, ఫోటోలను ఆన్‌లైన్‌లో షేర్ చేయడంతో పలువురు నెటిజెన్లు లక్షద్వీప్‌ను మల్దీవులతో పోల్చడం, మన దేశ అందాలను ఆస్వాదించే ఆన్ లైన్ లో ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ఫోటోలను షేర్ చేస్తూ “సాహ సం ఇష్టపడే వారు ఎవరైనా కచ్చితంగా లక్షద్వీప్ చూడాల్సిందే” అంటూ ప్రధాని మోదీ ‘ఎక్స్ హ్యాండిల్’లో రాస్తూ లక్షద్వీప్ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పోస్ట్ చేశారు. ఈ విషయాలకు మాల్దీవుల మతిలేని మంత్రి మరియం షివుమా వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తూ మోదీని ‘జోకర్ లేదా విదూషకుడిగా, టెర్రరిస్ట్, ఇజ్రాయిల్ చేతిలో కీలుబొమ్మ లేదా తోలుబొమ్మ’గా పేర్కొంటూ ట్వీట్లు చేశారు. అలాగే మాల్దీవుల మంత్రులు మజీద్, మల్షా, ఎంపీ జహీద్ రమీజ్‌లు కూడా ఇవే రకమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తూ ‘భారత్‌లో హెూటల్ గదులు అసహ్యంగా ఉంటాయని, మా దేశంతో లక్షద్వీప్‌కు పోలికేంటి ?’ అంటూ నోరు పారేసుకున్నారు. మాల్దీవులకు ఏటా భారీగా పర్యాటకులను పంపే భారత్‌పై అలా నోరు జారడం దారుణం అంటూ సర్వత్రా ఆగ్రహజ్వాలలు ఎగిసిపడడం చూసాం. ఈ అనుచిత వ్యాఖ్యలకు స్పందించిన భారత ప్రముఖులు, సినీ ప్రముఖులు,ప్రముఖ క్రీడాకారులు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, నెటిజెన్లు ‘బాయ్‌కాట్ మాల్దీవ్స్’ అంటూ ముక్తకంఠంతో పిలుపునివ్వడం, ప్లాన్ చేసుకున్న హాలీడే ట్రిప్పులను పలువురు రద్దు చేసుకోవడం లాంటివి కుక్క కాటుకు చెప్పు దెబ్బగా పని చేశాయి. దిద్దుబాటు చర్యలను చేపట్టిన మాల్దీవుల మ-యిజ్జూ ప్రభుత్వం ఈ వివాదస్పద ద్వేశపూరిత వ్యాఖ్యలు చేసిన మరియం షియునా, మల్షా, హసన్ జిహాన్ అనబడే ముగ్గురు నోరుజారిన మంత్రులను బర్తరఫ్/సస్పెండ్ చేసినప్పటికీ మాల్దీవుల పర్యాటకంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడడం ప్రారంభమైంది.

ఇప్పటి వరకు ఇండియన్ బీచ్ అందాలను ఆస్వాదించడానికి కొంతైనా ఆసక్తి చూపని భారత సూపర్ స్టార్స్ నేడు అందమైన భారత బీచ్‌లను ఆస్వాదించడానికి పూనుకోవడం దేశ పర్యాటకానికి శుభ పరిణామంగా అర్థం చేసుకోవాలి. ‘ఎక్స్‌ప్లోర్ ఇండియన్ ఐలాండ్స్’ అంటూ నినాదాలు మిన్నంటుతున్న వేళ దేశ పర్యాటకాని కి ఊపిరులూదడం, దేశ ఆర్థికానికి ఊతం ఇచ్చే విధంగా మన ప్రభుత్వ పటిష్ట అడుగులు పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. 5,000 వేల ఏండ్ల నాగరికత, సంస్కృతి, వైవిధ్య కల్చర్ కలిగిన సువిశాల భారతంలో పోర్టుల నుంచి జీవ నదుల వరకు, దేవాలయాల నుంచి చర్చిల వరకు, అందమైన హరిత అడవుల నుంచి వన్యప్రాణ వరకు, పాకశాస్త్రం నుంచి హస్తకళల అద్భుతాల వరకు, అమాయక పల్లెల నుంచి ఆధునిక మెట్రొపాలిటన్ మహానగరాల వరకు, అమాయక గ్రామీణ గుడిసెల నుంచి పట్టణాల్లోని ప్యాలేస్‌ల వరకు అనంత



కొద్ది రోజుల క్రితం మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షద్వీప్‌లో చేసిన పర్యటన సందర్భంగా లక్షద్వీప్ సహజ అందాలు, బీచ్‌లు పర్యాటకులకు స్వర్గధామం అంటూ స్కూబా డైవింగ్, బీచ్‌ల అందా లను ఆవిష్కరించే విధంగా కొన్ని ఆకర్షణీయ అద్భుత వీడియోలు, ఫోటోలను ఆన్‌లైన్‌లో షేర్ చేయడంతో పలువురు నెటిజెన్లు లక్షద్వీప్‌ను మల్దీవులతో పోల్చడం, మన దేశ అందాలను ఆస్వాదించే ఆన్ లైన్ లో ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ ఫోటోలను షేర్ చేస్తూ “సాహ సం ఇష్టపడే వారు ఎవరైనా కచ్చితంగా లక్షద్వీప్ చూడాల్సిందే” అంటూ ప్రధాని మోదీ ‘ఎక్స్ హ్యాండిల్’లో రాస్తూ లక్షద్వీప్ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో పోస్ట్ చేశారు.

వైవిధ్యభరిత అందాలు కొలువైన కోవెలగా భారతం పర్యాటకులకు అందాల విందులు చేసే అన్ని అర్హతలను కలిగి ఉన్నది. భారత్‌కు 7,000 కిమీ సముద్ర తీరం, 1,000కి పైగా పోర్టులు ఉండడం మన ప్రత్యేకత. భారత్‌లో ఆంగ్లభాష మాట్లాడే ప్రజలు అనేకం కనిపించడంతో పాటు పర్యాటకులతో స్నేహపూరితంగా మసలుకునే స్వభావం మన రక్తంలోనే ప్రవహిస్తున్నది. ప్రతి ఏట విదేశాలకు 20 మిలియన్ల భారతీయ పర్యాటకులు వెళుతుండగా, మన దేశానికి 7 మిలియన్ల విదేశీ పర్యాటకుల మాత్రమే రావడం జరుగుతోంది. నేడు వందకు పైగా రైల్వే స్టేషన్లు, అనేక అత్యాధునిక ఎయిర్ పోర్టులు, సూపర్ హైవేలు అందుబాటులోకి వచ్చినప్పటికీ విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి మన విలక్షణ వైవిధ్యాలను పరిచయం చేయడానికి మరెంతో చేయాల్సి ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

నేడు ప్రపంచ దేశాల్లో పర్యాటకులను ఆకర్షించే ఉత్తమ దేశాల “ట్రావెల్ అండ్ టూరిజం డెవలప్‌మెంట్ ఇండెక్స్” జాబితాలో భారత్‌కు 54వ స్థానం లభించడం విచారకరం. భారత కేంద్ర ప్రభుత్వంలోని పర్యాటక మంత్రిత్వశాఖకు సాలీనా రూ: 2,400 కోట్లు బడ్జెట్ మాత్రమే కేటాయించడం మన ప్రాధాన్యాలను స్పష్టం చేస్తున్నది. యూపీ, పంజాబ్, తెలంగాణ, ఎంపీ, ఢిల్లీ రాష్ట్రాల ప్రచార ఖర్చు కూడా మన భారత పర్యాటక మంత్రిత్వ శాఖకు కేటాయించిన సొమ్ము కంటే అధికంగా ఉండడం సోచనీయం. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ‘గాడ్స్ ఓన్ కంట్రీ’ అనే నినాదంతో తన పర్యాటకాన్ని ప్రచారం చేసుకుంటున్నది. గుజరాత్ కూడా అమితాబచ్చన్‌ను పర్యాటక ప్రచారానికి వినియోగించుకోవడం కూడా సత్ఫలితాలను ఇస్తున్నది. అస్సోం, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు సినీ దిగ్గజాలైన అక్షయ్ కుమార్, ప్రియాంక చోప్రా, కంగనా రానౌట్‌లను వాడుకోవడం చూసాం. పరిస్థితులను అర్థం చేసుకున్న మన ప్రధాని మోదీ ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ తానే ప్రధాన ఆకర్షణగా మన పర్యాటకానికి ప్రచారం చేయడం ముదావహం. మన హిల్ స్టేషన్లను అర్బన్ స్లమ్ సెంటర్స్‌గా మార్చడం, పర్యాటక కేంద్రాల్లో రెస్టారెంట్లు నెలకొల్పడానికి 40కి పైగా ప్రభుత్వ అనుమతులు అవసరం కావడం, రైలు/రోడ్డు/విమానయాన రవాణా సౌకర్యాలు కొరవడడం, అనారోగ్యాల నెలవులుగా పబ్లిక్ యుటిలిటీస్ ఉండడం, పరిసరాల అపరిశుభ్రతలు ఆహ్వానం పలకడం లాంటి సమస్యల వలయంలో మన దేశ పర్యాటకం విలవిల్లాడుతున్నది. సౌదీ అరేబియా, ఇండోనేషియా, ఓమన్, యూఏఈ లాంటి దేశాలు విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి అనేక సృజనశీల ప్రచారాలు చేయడం మనకు గుణపాఠం కావాలి. దుబాయ్, హాంకాంగ్, సింగపూర్, ఇస్తాంబుల్, అబుదాబి, కువైట్, ఓమన్, ఖతార్ లాంటి ప్రాంతాలకు భారత పర్యాటకుల క్యూ కట్టడం అనాదిగా జరుగుతోంది. ఇలాంటి దేశాలను స్ఫూర్తిగా తీసుకొని భారత దేశం తన పర్యాటక రంగానికి సత్వరమే మెరుగులు దిద్దాల్సి ఉంది. పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికం కూడా ముడిపడి ఉందని మరిచిపోరాదు. ప్రపంచానికి యోగా, వ్యాక్సీన్స్, మిలిటరీ పవర్ లాంటివి ఎన్నో పరిచయం చేసిన భారతం నేడు అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మారాలని ఆశిద్దాం.

గత నవంబర్‌లో అధ్యక్షుడిగా గెలిచిన మహమ్మద్ ముయిజ్జూ “ఇండియా అవుట్” అనే భారత వ్యతిరేక తీరును ప్రదర్శిస్తూ, గత కొన్నేళ్లుగా మాల్దీవుల్లో సేవలు అందిస్తున్న మన సైన్యాన్ని మార్చి 15, 2024 వరకు వెళ్లిపోవాలని కూడా తెలియజేస్తూ, గత రెండు దశాబ్దాలుగా చైనాకు దగ్గర కావడానికి అడుగులు వేయడం కూడా దేశ భద్రతకు మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గత అర్థ శతాబ్దం పాటు భారత మిత్రుత్వ ప్రభుత్వాలు మాల్దీవుల్లో కొలువు కావడంతో భారత్ - మాల్దీవుల సంబంధాలు ఉన్నత స్థాయిలో కొనసాగాయి. అనేక చిన్న ద్వీపాలు కలిగిన మాల్దీవుల్లో 800 కిమీ మేరకు భౌగోళిక వ్యూహాత్మక స్థానంగా ఎకనమిక్ జోన్ ఉండడంతో పాటు ఇప్పటి వరకు మానవ ఆవాసాలు లేని 35కు పైగా ద్వీపాల్లో మిలిటరీ/ సివిల్ సంస్థాపనలకు అవకాశాలు ఉండడం మాల్దీవులకు కలిసి వచ్చిన అంశంగా అర్థం చేసుకోవాలి. శ్రీలంక మాదిరిగా మాల్దీవులు కూడా ఆర్థిక సహాయం కోరి చైనా గుప్పిట్లోకి చేరడం కూడా భారత భద్రతకు మంచిది కాదు. మాల్దీవులతో సంయమనం పాటిస్తూ పరిపక్వతతో కూడిన సంబంధాలను కొనసాగించడమే ఉత్తమమని సలహా ఇస్తున్నారు. మాల్దీవులతో వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి, దేశ భద్రతకు సత్సంబంధాలను కొనసాగించడానికి, ఇండియా వ్యతిరేక భావనలను తగ్గించడానికి భారత విదేశాంగశాఖ కృషి కొనసాగించాలి. భారత్‌తో వ్యతిరేక భావన కలిగిన మాల్దీవుల మొయిజ్జూ ప్రభుత్వం ఉన్నంత వరకు సున్నితమైన అంతర్జాతీయ సంబంధాలను మాల్దీవులతో కొనసాగించడమే ఉత్తమ విధానమని తెలుసుకోవాలి.

‘భిన్నత్వంలో ఏకత్వం’ సాధించిన భారతంలో అపారమైన వైవిధ్యభరిత, ఆకర్షణీయ అందాల విందులు, బహువిధాల జీవ-నశైలిలు, సహజ అందాలు ఆరేసిన ప్రాంతాలు అనేకం ఉన్నాయి. మన సహజ వనరులు, చారిత్రక కట్టడాలు, కొండకోనలు, డిజిటల్ వెలుగులు, మహానగరాల మహాద్భుత ఆకర్షణలు లాంటివి అనేకం విదేశీ పర్యాటకాలకు వీనుల విందులు, కళ్లకు పసందులు చేయాలని కోరుకుందాం. భవ్య భారత పర్యాటక క్షేత్రాలకు అవసర మెరుగుదిద్ది ప్రపంచ పర్యాటకుల స్వర్గధామంగా భారతాన్ని తీర్చిదిద్దుదాం. భారత్ అనాదిగా నమ్మిన ‘అతిథి దేవోభవా(ది గెస్ట్ ఈజ్ గాడ్)’ అనే నినాదాన్ని మన పర్యాటకాభివృద్ధికి వినియోగించుకుంటూ, మాల్దీవులతో వ్యూహాత్మక సంబంధాలనుకొనసాగిస్తూ మన దేశ విలక్షణతలను విదేశీయులకు పరిచయం చేద్దాం.

# గణతంత్రాన్ని కాపాడుకుందాం




■ మన రాజ్యాంగం విశిష్టమైనది, అత్యుత్తమమైనది ■ రాజ్యాంగానికి కట్టుబడిన వారికే ఈ దేశంలో స్థానం ■ వ్యక్తి కన్నా దేశం గొప్పదన్నదే మౌలిక సూత్రం ■ ప్రభుత్వాలు ఎలా వ్యవహరించాలో తెలిపే అధికరణాలు ■ రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనది

ఎన్.సీతారామయ్య
9440972048

మనం తిరుమల కొండ ఎక్కుతుంటే ప్రతి చోటా ధర్మో రక్షితి రక్షిత అనే సూక్తి ప్రతి చోట కనబడుతుంది.ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనలను రక్షిస్తుంది అని ఈ సంస్కృతి సూక్తికి అర్థం. అంటే భారత రాజ్యాంగాని మన రక్షిస్తే రాజ్యాంగం మనలను కాపాడుతుంది అని తాత్పర్యం 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకొని వారికి కృతజ్ఞతలు చెప్పుకోవాల్సి ఉంది. ప్రపంచంలోని శ్రేష్ట రాజ్యాంగాలల్లో భారత రాజ్యాంగం ఒకటి. ఇది 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. ప్రపంచంలో వివిధ దేశా ల్లోని వివిధ దేశాల రాజ్యాంగాలన్నింటికన్నా మన రాజ్యాంగం విశిష్టమై నది. అత్యుత్తమమైనది. మనది లిఖితరాజ్యాంగం. ప్రభుత్వం శరీరమైతే, రాజ్యాంగం ఆత్మలాంటిదని రాజ్యాంగ నిపుణులు అభివర్ణించారు. రాజ్యాంగానికి కట్టుబడిన వారికే ఈ దేశంలో స్థానం. ప్రజల అవ సరాలు, సంక్షేమం, హక్కులు కాపాడటం కోసమే రాజ్యాంగానికి సవరణలు జరిగాయి. వ్యక్తి కన్నా దేశం గొప్పదన్న మౌలిక సూత్రం ప్రకారం మన దేశం రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వస్తున్నది. భారత రాజ్యాంగంలోని మొదటి రెండు అధ్యాయాలు ఇందుకోసం కేటాయించారు. మొదటి అధ్యాయాన్ని రెండవ అధ్యాయం వ్యాఖ్యానిస్తుంది. రాజ్యాంగంలోని ఆరవ అధ్యాయంలోని రెండవ భాగం లో 72-122 మధ్యగల నిబంధనలు పార్లమెంటు నిర్మాణాన్ని సూచిస్తాయి. అంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని ఎన్నికల ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం మంత్రుల నియమకం వాటి హక్కులు బాధ్యతలు అన్ని అసందిగ్ధముగా నిర్వహించారు. అంతే కాదు మన ఫెడరేషన్( సమైక్య)లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు కూడా రాజ్యాంగంలో స్పష్టంగా నిర్వర్తించారు. సంక్షేమ రాజ్యం(వెల్ఫేర్ స్టేట్) మన లక్ష్యం అని చెప్పారు ఇందులో ప్రభుత్వరంగ - ప్రైవేటురంగ సంస్థల పరిమితులు పనితీరు - అత్యవసర పరిస్థితిలో నిర్వహించవలసిన విధులు, న్యాయవ్యవస్థ నిర్మాణం వాటి పనితీరు పరిధి %--% వ్యక్తిస్వాతంత్ర్యము - పత్రికస్వాతంత్ర్యము - వంటి అంశాలన్నింటిని(ద్వితీయాద్యాయం) చాలా స్పష్టంగా నిర్వచించారు. ప్రాచీన భారతంలో లిఖిత రాజ్యాంగాలు లేవని రాజు స్థూలంగా తన అభిష్టనుసారం పాలించేవాడని ఒక అభిప్రాయం సమాజంలో ఉంది. పురోహిత వర్గాల సహాయంతో రాజ్య వ్యవస్థ నడిచేదని దు-ర్భవనను సూడో సెక్యులరిస్టులు బలంగా ప్రచారం చేశారు. ఇందుకు కారణాలు బ్రిటన్ వంటి దేశాల్లో రాజుకు పోపుకి మధ్య జరిగిన మత యుద్ధాలు భారతదేశంలో అలాంటి పరిస్థితులు లేదు. అంతేకాదు రాజ్యాంగాలు యుగయుగాలాల్లోనూ మారుతూ వచ్చాయి. మనుస్మృతి తర్వాత కాలంలో పరాశరస్మృతి, శంబ లిఖిత స్మృతి వంటివి ఎన్నో వచ్చాయి. ఆ మాటకొస్తే 1950 నాడు అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన రాజ్యాంగం 75 సంవత్సరాల్లో అనేక సార్లు మార్చబడింది కాబట్టి సారాంశం ఏమిటంటే రాజ్యాంగాలు ప్రజలకోసం ఏర్పడి ప్రజాసంక్షేమాన్నే పరిక్షించేందుకోసం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాయి. వివిధ దేశాలు తమతమ సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా రాజ్యాంగాలు రూపొందించుకుంటాయి. రాజ్యాంగం అంటే రాజ్యంలో అంతర్భాగమైన పౌరుల అనూహ్య సంబంధాన్ని నిర్ధారించే పద్ధతినే రాజ్యాంగం అని పిలుస్తారు అన్నాడు గ్రీక్ తత్వవేత్త అరిస్టాటిల్. ఆధునిక భారత రాజ్యాంగం రూపొందించడానికి ముందు 1857లో విక్టోరియా రాణి భారత్ కౌన్సిల్ తర్వాత 1861,1892,1909,1919,1935 లల్లో కొన్ని ప్రభుత్వ చట్టాలు వచ్చాయి. వాటిని గమనించి 1950లో సర్వసత్తాక రాజ్యాంగం భారత్ కు ఏర్పడింది 1919లో రష్యా బోల్షవిక్ విప్లవం తర్వాత 1948 లో చైనాలో మాహా రూపొందించిన రాజ్యాంగాలు గతంలోని తమ దేశ చరిత్రకూ సంస్కృతికి ఎటువంటి సంబంధం లేనివిగా వారే నిర్ణయించారు 2015లో నేపాల్ లో సరిగ్గా అలాగే జరిగింది. చాలా దేశాల్లో సమైక్యలు కేంద్రలో ఘర్షణకు దిగి స్వతంత్ర దేశాలుగా విడిపోవటం కూడా జరిగింది.అట్టి పోకడలను మన దేశంలో రాకుండా చూడాలి. భారత రాజ్యాంగంలో మూడవ భాగంలో 12 నుండి 32 వరకు గల అధికరణలు ప్రాథమిక హక్కులను నిర్వచించాయి. అయితే ప్రజలు హక్కుల పేరుతో బాధ్యతలు మరిచిపోవటంతో 42వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా పౌరులు నిర్వహించవలసిన ప్రాథమిక బాధ్యతలను వివరించి చెప్పింది. ఒక చిన్న ఉదాహరణ చూద్దాం ప్రాథమిక హక్కులకు వ్యాఖ్యానంగా నిర్దేశిక సూత్రాలల్లో 19-1ఏ వ్యక్తి బావ పత్రిక స్వాతంత్ర్యలు ప్రసాదించారు. ఇవి ఆపరిమితం కాదు నా స్వాతంత్ర్య0 నీ స్వాతంత్ర్యన్ని హరించేది కాకూడదు అది గమనించినప్పుడు చట్టసభలలోను ఎన్నికల ర్యాలీలల్లోను అశ్లీల ప్రసంగాలు ఉండవు అంటే రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతున్నదని అర్థం. ద్వితీయధ్యాయంలోని 48వ అధికరణ0లో పర్యావరణ పశు సంరక్షణ వివరాలున్నాయి. మరి ఈ అధికారణా0 ఎవరు పాటించడం లేదు. సరికదా ఎవరైనా పాటిస్తే వారిని కమ్యూనల్ అంటున్నారు రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుండి 51 వరకు నిర్దేశక నియమాలు పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశికలోని ఆదర్శాల సాధనను ఇవి విస్తరిస్తాయి వ్యాఖ్యానిస్తాయి. వీటికే నిర్దేశక లేక ఆదేశిక సూత్రాలు అని పేరు వీటిని శ్రేయోరాజ్యస్థాపన,శాసనసభల విదివిదానాలు, చట్టాలు, ఆర్థిక వనరులు, రాజకీయ పార్టీల స్వీయ ఎజెండాలకు అతీతంగా ఆయా ప్రభుత్వాలు ఎలా వ్యవహరించాలో ఈ అధికరణాలు నిర్దేశిస్తాయి. వీటిని వివిధ రాష్ట్రప్రభుత్వాలు సమ-ర్థవంతంగా నిర్వహించకపోవడానికి కారణం అయా పార్టీల స్వీయ ఎజెండాలే. 1990లో వేలాది కాశ్మీరీ పండిట్లు కట్టుబట్టలతో కాందిశీకులై తమ జన్మస్థలాలు వదిలి పెట్టి ఢిల్లీకి వలసవచ్చారు. అంటే ఇక్కడ పాకిస్తాన్ విజయం సాధించింది అని అర్థం. భారత రాజ్యాంగాన్ని అమెరికా రాజ్యాంగంతో పోల్చి చూసిన నిపుణులు మనదే శ్రేష్టంగా ఉన్నదని అంగీకరించారు. గత 75 సంవత్సరాల్లో అనేక సార్లు కాలానుగుణమైన మార్పులుచేర్పులు కూడా చేశారు. రాజ్యాంగ రూపక ల్పనకు దాదాపు మూడేళ్ళు పట్టింది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఎన్ని సంక్షోభాలు వచ్చి నా, మన దేశం జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను తట్టుకుని నిలబడగలిగిందంటే మన రాజ్యాంగం ర క్షక కవచంలా కాపాడటమే కారణం. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం రాజ్యాంగాన్ని సవరిం చినట్టే, ఇతర వెనుకబడిన తరగతులను (ఒబీసీలను) గుర్తించి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దత్తం చేయడానికి 127వ సవరణ చేశారు. సామాజిక న్యాయానికి మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేయడానికి రాజ్యాంగం కల్పించిన వెసులు బాటే కారణం. అంటరానితనాన్ని నిర్మూలిం చేందుకు రాజ్యాంగం పెద్ద పీట వేసింది. సమాజంలో అన్నివర్గాల వారూ సమష్టిగా, సామరస్యంతో కలిసి మెలిసి జీవించాలని మన రాజ్యాంగం ఘోషిస్తోంది. సామాజిక న్యాయ సూత్రాల అమలులో చాలా వరకూ పురోగతి కనిపిస్తున్నా, మహిళా సాధికారత విషయంలో మన దేశం ఇంకా వెనుకబడే ఉంది.రాజ్యాంగం అనేది ఒక సిద్ధాంత గ్రంథం. సిద్ధాంతం ఎప్పుడైన ఆచరించేవారి బలం మీద ఆవిష్కరించబడుతుంది. చట్టసభలలో ఎన్నికల తర్వాత ప్రవేశించిన ప్రతినిధులు రాజ్యాంగం తమకు ప్రసాదించిన అధికారాలను విధులను నిధులను దుర్వినియోగం చేస్తే అది రాజ్యాంగం తప్పిదం ఎలా అవుతుంది? రంజిట్ మలాని,మహేష్,పాల్కివాలా,పరాశరన్,నారిమన్ వంటి రాజ్యాంగ నిపుణులైన న్యాయకోవిద్ లు తమ ప్రతిభాపాటావాలలో ఎన్నో సందర్భాలల్లో రాజ్యాంగానికి అనే చిత్రవిచిత్ర భాష్యాలు చెప్పి న్యాయస్థానాల్లో విజయాలు సాధించారు కాదనగలమా?ప్రలోభాలు చూపి ఓట్లువేయించుకోవడం రాజ్యాంగ విరుద్ధం అలాగే ఒక గుర్తింపు పొందిన పార్టీ గుర్తు మీద గెలిచి మరొక పార్టీకి అమ్ముడుపోవడం రాజ్యంగా ఉల్లంఘన క్రిందికి వస్తుంది.అంతే కాదు నేరస్థులు తమ పలుకుబడి ఉపయోగించి న్యాయస్థానాలల్లో తప్పించుకున్న సందర్భలున్నాయి. ప్రజాస్వామ్య వాదులందరూ అప్రమత్తంగా వుండాలి. సార్వభౌమాధికారాన్ని కలిగియున్న దేశ ప్రజానీకమే రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని కూడా పరిరక్షించుకోవాలి.

# విజయవాడలో వుమ్మిడి జ్యువెలర్స్ ఎగ్జిబిషన్

విజయవాడ, : దక్షిణ భారతదేశంలోని వారసత్వ ఆభరణాల బ్రాండ్ అయిన వుమ్మిడి బంగారు జ్యువెలర్స్ విజయవాడలో జనవరి 24 మరియు 25 తేదీల్లో ట్యాన్రీన్ హాల్ 1 2, లెమన్ ట్రీ ప్రీమియర్లో తమ సాంప్రదాయ ఆభరణాల ప్రదర్శనను నిర్వహిస్తోంది. ప్రత్యేకంగా డిజైన్ చేయబడిన బంగారు ఆభరణాలు, సొగసైన వెండి వస్తువులు మరియు కళ్ల చెదిరే అత్యాధునిక ఆభరణాలు ప్రదర్శనలోభాగంగా ఉంటాయి. ఎగ్జిబిషన్ గురించి వుమ్మిడి బంగారు జ్యువెలర్స్ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ అమరేంద్రన్ వుమ్మిడి మాట్లాడుతూ, పవిత్రమైన మరియు సాంస్కృతికంగా గొప్ప నగరమైన విజయవాడకు మా అత్యుత్తమ ఆభరణాల సేకరణను తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది. మా డిజైన్ల గొప్ప కళాత్మక జ్ఞానానికి పేరుగాంచిన విజయవాడ ప్రజలను ఆకట్టుకుంటాయని మేము ఖచ్చితంగా అనుకుంటున్నాము. మా ప్రతి ఆభరణం చెన్నైలోని మా క్రియేటివ్ సెంటర్లో రూపొందించబడింది. అత్యున్నత-నాణ్యత డిజైన్లను సాధించడానికి, ప్రత్యేకమైన డిజైన్లను రూపొందించడానికి మరియు అత్యధిక ఆర్డర్ యొక్క ప్రామాణికతను నిర్ధారించడానికి సాంప్రదాయ పద్ధతులు ఉపయోగించబడతాయన్నారు.

## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ డిజిటల్ ఫిక్స్డ్ డిపాజిట్ రేటు 8.85%

దేశంలో అతిపెద్ద ఆర్థిక సేవల గ్రూపులో ఒకటైన బజాజ్ ఫిన్సర్వ్లో భాగమైన బజాజ్ ఫైన్స్ లి., ఫిక్స్డ్ డిపాజిట్ (ఎఫ్డి)ని ప్రవేశపె డుతున్నట్లు ప్రకటించింది. తన యాప్ వెబ్సైట్ ద్వారా బుక్ చేసుకున్న డిపాజిట్లకు 8.85% వరకూ ప్రత్యేక రేట్లని అందిస్తోంది.2024 జనవరి 2 నుంచి, బజాజ్ ఫిన్సర్వ్ యాప్, వెబ్సైట్ ద్వారా 42 నెల్ల కాలపరిమితికి బుక్ చేసుకున్న ఎఫ్డిలకు సీనియర్ సిటిజన్లకు బజాజ్ ఫైనాన్స్ ఏడాదికి 8.85% వరకూ ఇవ్వనుంది. 60 ఏళ్ళలోపు వయస్సు డిపాజిటర్లు ఏడాదికి 8.60 వరకూ వడ్డీ పొందవచ్చు. కొత్తగా చేసే డిపాజిట్లకు, మెచ్యూరయిన డిపాజిట్లని 42 నెల్ల కాలపరిమితికి రెన్యువల్ చేసినపుడు కొత్తగా సవరించిన వడ్డీ రేట్లు వర్తిస్తాయి, గరిష్టంగా రూ. 5 కోట్ల వరకూ డిపాజిట్ చేసుకోవచ్చు.,,,,,,బజాజ్ ఫైనాన్స్ కి, 2023 సెప్టెంబర్ 30 నాటి వరకూ, 76.56 మిలియన్ ఖాతాదారులు, 44.68 మిలియన్ నెట్ యూజర్లు ఉన్నారు. డాటా.ఐ.ఒ నివేదిక ప్రకారం, ప్లేస్టోర్ లోని ఫైనాన్షియల్ డొమైన్లో, భారతదేశంలో బజాజ్ ఫిన్సర్వ్ యాప్, అత్యధికంగా డౌన్లోడ్ చేసుకున్న 4వ యాప్ గా నిలిచింది.,2023 సెప్టెంబర్ 30 నాటికి, రూ. 54,821 కోట్ల పైగా మొత్తం డిపాజిట్ బుక్, 1.4 మిలియన్ డిపాజిట్లతో, ఈ కంపెనీ దేశంలోనే అత్యధిక డిపాజిట్లు స్వీకరించిన ఎన్బిఎఫ్సి గా అవతరించింది.

## ఆర్థిక విధాన సమస్యల నైపుణ్యం




ప్రపంచ అస్థిరత మరియు ముఖ్యమైన భౌగోళిక రాజకీయ ప్రమాదాల మధ్య గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక విధాన సమస్యల నైపుణ్యం మరియు చురుకైన నిర్వహణ, ప్రధాన ఎదురుగాలుల నుండి భారత ఆర్థిక వ్యవస్థను విజయవంతంగా రక్షించింది. ఫలితంగా, భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అతిపెద్ద మరియు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వంటి పథకాల ద్వారా ఉత్పాదక రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత మరియు వ్యాపారాన్ని సులభతరం చేసే ప్రయత్నాలతో సహా ఇతర చర్యలతో పాటు భౌతిక మరియు డిజిటల్ అవస్థాపన రెండింటిపై గణనీయమైన దృష్టి పెట్టడం వల్ల పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేశాయి. ముఖ్యంగా ఆటోమోటివ్ రంగం కూడా పుంజుకుంది. ముందుచూపుతో, విధాన స్థిరత్వం మరియు పెట్టుబడులను ప్రోత్సహించడం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నిరంతర ప్రాధాన్యత దేశం యొక్క ప్రపంచ పోటీతత్వాన్ని మరింత పెంచడమే కాకుండా తయారీ మరియు సేవా రంగం వృద్ధికి దారి తీస్తుంది, సరఫరా గొలుసు సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది మరియు అధిక ఉపాధిని సృష్టించి తద్వారా సామాజిక లాభాలకు దారి తీస్తుంది. శిలాజ ఇంధనాలపై తక్కువ ఆధారపడే ఆర్థిక వ్యవస్థ మరియు రవాణా రంగాన్ని పచ్చటి భవిష్యత్తుకు మార్చే దిశగా ప్రభుత్వం తన కృషిని కొనసాగిస్తుందని మరియు మన దేశ అవసరాలకు స్కేల్లో మరియు సాధ్యమైనంత వేగంగా సరిపోయే క్లీనర్ ఎనర్జీ ఎంపికలను కలిగి ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము. సౌర, పవన శక్తి, జీవ ఇంధనాలైన ఇథనాల్ మరియు బయోగ్యాస్ వంటి సహజ మరియు స్వదేశీ ఇంధన వనరులను ఉపయోగించుకునే వివిధ సాంకేతికతలకు ఇది విధాన మద్దతును కలిగి ఉంటుంది, ఇవి దేశంలో ఆర్థిక సంపదను సృష్టించడంలో సహాయపడతాయి, తద్వారా మన దిగుమతి ఆధారపడటాన్ని తగ్గించడం మరియు ఆర్థిక దుర్బలత్వాన్ని అరికట్టడం.

## ఇంటర్షిప్ అవకాశాల్లో 200% వృద్ధి



గత ఐదేళ్లలో భారతదేశంలో ఇంటర్న్షిప్ అవకాశాలు గణనీయంగా (200%) పెరిగినట్లు ప్రముఖ కెరీర్-టెక్ ప్లాట్ఫాం ఇంటర్న్శాలా పేర్కొంది. 2023లో అన్ని ఇంటర్న్షిప్లో బిజినెస్ డెవలప్మెంట్, మేనేజ్మెంట్ రంగానికి సంబంధించినవి 44 శాతంగా ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో 20%, మీడియా రంగంలో 18% ఇంటర్న్షిప్లు ఉన్నాయి. ఈ ఇంటర్న్షిప్లో విద్యార్థులకు కనీస స్టైఫండ్ నెలకు రూ. 8000, గరిష్ఠ స్టైఫండ్ నెలకు రూ. 1,35,000 వరకు ఉంది. ఇంటర్న్షిప్లు ఒక వారం నుంచి ఆరు నెలల వరకు సగటున 3.5 నెలల వ్యవధి కలిగి ఉన్నాయి. దిల్లీ-ఎన్సీఆర్ 34%తో.. ఇంటర్న్షిప్ ఓపెనింగ్స్లో సింహభాగాన్ని కలిగి ఉంది. ముంబయి 16%, బెంగుళూరు 10%, పుణె 5%, హైదరాబాద్, జైపూర్ 3% చొప్పున ఉన్నాయి. ముఖ్యంగా పెద్ద నగరాలు ఔత్సాహిక విద్యార్థులకు మంచి అవకాశాలను అందించాయి.

## దుబాయ్లో తగ్గిన గోల్డ్ రేట్



యూఎస్లో రేట్ కట్ ఆశలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు అతి స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,031.80 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో ఇవాళ బంగారం, వెండి రేట్లు ...** హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఛ 57,800 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ63,050 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ఛ 47,290 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 77,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ57,800 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 63,050 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,290 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 77,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

**ప్లాటినం ధర ...** మన దేశంలో 10 గ్రాముల 'ప్లాటినం' ధర ఛ 320 తగ్గి ఛ 24,060 వద్ద ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం సహా దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధర అమల్లో ఉంది. పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే అనేక పరిణామాల మీద ఈ మార్పులు ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడం లేదా తగ్గడం వల్ల మన దేశంలో ధరలు మారుతుంటాయి

# మార్స్ పెట్ కేర్తో బ్లూ క్రాస్ లవ్ మై ఇండీ డాగ్ షో



హైదరాబాద్ : హైదరాబాద్ బ్లూక్రాస్ ఆధ్వర్యంలో దోమలగూడలోని చైతన్య విద్యాలయంలో లవ్ మై ఇండీ డాగ్ షో రెండో ఎడిషన్ ను నిర్వహించారు. వీధికుక్కల ఉత్సవంగా చేసుకునే ఈ శక్తివంతమైన కార్యక్రమంలో, అనేక వీధికుక్కలు, వాటిని పెంపకంచేసేవారు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది జంతు సంక్షేమం విషయంలో హైదరాబాదు దీర్ఘకాలికంగా ఉన్న నిబద్ధతను, మన భారతీయుల జీవితాల్లో భాగమైన ఈ విభిన్నమైన కుక్కలను ప్రదర్శిస్తుంది.

లవ్ మై ఇండీ డాగ్ షోలో 'యంగ్/ వైజ్ ఇండీ, గ్రేట్ ఇండీ' లాంటి కేటగిరీలు ఉన్నాయి. ఇది వివిధ వయస్సులు, పరిమాణాలలో ఉన్న ఇండీ కుక్కలను గుర్తించడానికి ఒక వేదికను అందిస్తుంది. ప్రతి కేటగిరీలో విజేతలకు మార్స్ పెట్కేర్ వారి ఆధ్వర్యంలో వాటి విభిన్నమైన వ్యక్తిత్వాలు, లక్షణాలను గురించి తెలియజేస్తూ సర్టిఫికెట్లు, స్పెషల్ పెడిగ్రీ హాంపర్లు అందజేశారు. డాక్టర్ లక్ష్మీ రమణ, డాక్టర్ శుభమ్ వైద్, హైదరాబాద్ బ్లూక్రాస్ ప్రెసిడెంట్ అపర్ణారావు, డాగ్ బిహేవియర్ స్పెషలిస్ట్ వినోద్ పాయిలాల్, మీటమ్ కొన్సోలీ, శ్రేయా పరోపకారి వంటి ప్రముఖ న్యాయనిర్ణేతల ప్యానెల్ కుక్కల ప్రవర్తన, స్నేహం ఆధారంగా అంచనా వేసి, ఇండీస్లు అంతర్లీనంగా ఉండే అందం, వైవిధ్యాన్ని ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో బ్లూక్రాస్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, ఛైర్పర్సన్ అమల అక్కినేని తన ఉత్సాహాన్ని పంచుకుంటూ ఇలా చెప్పారు. లవ్ మై ఇండీ డాగ్ షో అనేది కేవలం ఒక కార్యక్రమమే కాదు. ఇండీ కుక్కలకు ఉండే అపారమైన శక్తిసామర్థ్యాలు, నిబద్ధతను పండుగలా జరువుకునే ఉద్యమం. మార్స్ పెట్ కేర్ తో మా సహకారం దీనిని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఈ వేదిక ఈ అద్భుతమైన జంతువులను గౌరవించడమే కాకుండా, పెంపుడు జంతువులు, వాటిని పెంచుకునే కుటుంబాల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. జంతు సంక్షేమాన్ని ప్రోత్సహించాలన్న మా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని అని ఆమె తెలిపారు.

మార్స్ పెట్కేర్ ఇండియా సేల్స్ డైరెక్టర్ నితిన్ జైన్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శనను నిర్వహించి, పెంపుడు జంతువులకు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించాలనే మా ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనను నిర్వహించి, ప్రదర్శనలో భాగస్వాములు కావడానికి వీలు కల్పించినందుకు హైదరాబాద్కు చెందిన బ్లూ క్రాస్ను నేను అభినందించాలనుకుంటున్నాను.

# ఐఎంటి హైదరాబాద్లో హెచ్ఆర్ లీడర్షిప్ కాన్ క్లేవ్ 2024



హైదరాబాద్ : హెచ్ఆర్ లీడర్షిప్ కాన్క్లేవ్ 2024 ను ఐఎంటి హైదరాబాద్లో నిర్వహించారు. ఐఎంటి హైదరాబాద్ కు చెందిన , హ్యూమన్ రిసోర్స్ క్లబ్ సినర్జీ, కాన్క్లేవ్ను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ సంవత్సరం సదస్సును ' ఎంపవరింగ్ ఫ్యూచర్ వర్క్ఫోర్స్: స్ట్రాటజీస్ ఫర్ ఇన్క్లూజివ్ లీడర్షిప్' నేపథ్యం తో నిర్వహించారు. ప్రొఫెసర్ (డాక్టర్ ) వెంకట చక్రపాణి (డీన్ అకడమిక్స్) హెచ్ఆర్ లీడర్షిప్ కాన్క్లేవ్ 2024లో మాట్లాడుతూ 'హెచ్ఆర్ యొక్క భవిష్యత్తు తీర్చిదిద్దటం లో నాయకత్వం పాత్రను చెప్పారు. ప్రొఫెసర్ (డా.) తుంప డే , అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు హెచ్ఆర్ లీడర్షిప్ కాన్క్లేవ్ చైర్ మాట్లాడుతూ భవిష్యత్ సిబ్బందికి సాధికారత కల్పించటం గురించి చర్చించారు.

ముఖ్య వక్త గా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్లో సిహెచ్ఓ శ్రీమతి ఉమా రావు గందూరి మాట్లాడుతూ -వర్క్ఫోర్స్ మెటామార్ఫోసిస్: ది బిగ్ షిఫ్ట్ గురించి మాట్లాడారు. సమకాలీన ఉద్యోగ రంగాన్ని నడిపించే పరివర్తన అంశాలను గురించి శ్రీమతి గందూరి వెల్లడించారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, హైబ్రిడ్ వర్క్ మోడల్ మరియు గ్లోబలైజేషన్ను ముఖ్య డ్రైవర్లుగా తెలిపిన శ్రీమతి గందూరి రిమోట్ వర్క్ ప్రభావం, గిగ్ ఎకానమీ గ్రోత్ మరియు ఆటోమేషన్ , ఏఐనుండి సామర్థ్యాన్ని పెంచడం వంటి వాటిని నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమం లో ఐఎంటి హైదరాబాద్లోని ఏరియా చైర్పర్సన్ హెచ్ ఆర్ ప్రొఫెసర్.డా. రోమినా మాథ్యూ, ఫైర్సైడ్ చాట్ను నిర్వహించారు. లాయిడ్ బ్యాంకింగ్ గ్రూప్లో హెచ్ఆర్ హెడ్ డాక్టర్ విపుల్ సింగ్ మాట్లాడుతూ ఆర్థిక వృద్ధిని నడిపించడంలో సమ్మిళిత యొక్క పాత్రను వెల్లడించారు. వైవిధ్యం మరియు అధిక పనితీరు మధ్య అంతర్గత సహసంబంధాన్ని , కార్పొరేట్ సంస్కృతిని రూపొందించడంలో మానవ వనరుల యొక్క కీలకమైన ప్రభావాన్ని చెప్పారు.

శ్రీమతి పూజా ఖేమ్కా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ ఇండియా ఫైనాన్స్ కార్పొరేట్ ఆపరేషన్స్ , ఫోర్త్ పార్ట్నర్ ఎనర్జీలో హెచ్ఆర్ హెడ్ అంజలి భోలే దేశాయ్, ఎఫ్5 నెట్వర్క్స్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్లో హ్యూమన్ రిసోర్సెస్ విపి, శ్రీమతి మాల్విక జోషి, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్లో సీనియర్ డైరెక్టర్ మరియు సైట్ హెడ్ సందీప్ బెనర్జీ , అమర్ రాజా గ్రూప్ టాలెంట్ అక్విజిషన్ హెడ్ దిలీప్ కుమార్ ఖండేల్వాల్, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# వెయ్యి సంవత్సరాల పాటు నిలిచిఉండేలా శ్రీ రామ మందిర్




హైదరాబాద్ : శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అనుమతిననుసరించి, భారతదేశంలోని అతిపెద్ద నిర్మాణ సంస్థ లార్సెన్ టూబ్రో, నిర్మాణ వైభవంలో కొత్త మైలురాయిని నెలకొల్పుతూ శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని విజయవంతంగా రూపొందించి, నిర్మించింది.

శ్రీ రామ జన్మభూమి మందిర్ 70 ఎకరాల విస్తీర్ణంలో వైభవోపేతంగా నిర్మితమైనది, పురాతన నగారా శైలిలో నిర్మించబడిన ఈ అద్భుతమైన ఆలయం వెయ్యి సంవత్సరాల పాటు నిలిచి ఉండేలా తీర్చిదిద్దబడినది. ఆలయం 161.75 అడుగుల ఎత్తు, 380 అడుగుల పొడవు మరియు 249.5 అడుగుల వెడల్పుతో ఉంటుంది. ఈ మూడు అంతస్తుల ఆలయం , ముఖ్య శిఖర్ తో పాటుగా ఐదు మండపాలను కలిగి ఉంటుంది-నృత్య మండప్, రంగ్ మండప్, గూఢ్ మండప్, కీర్తన మండప్ మరియు ప్రార్థనా మండప్.

ఈ ప్రాజెక్ట్ గురించి లార్సెన్ టూబ్రో, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ ఎన్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ శ్రీరామ జన్మభూమి మందిర రూపకల్పన మరియు నిర్మాణంలో, మేము భారత ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, శ్రీరామునికి, జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, నృపేంద్ర మిశ్రాజీ, శ్రీ రామ జన్మభూమి మందిర్ ఆఫీసర్ ఆర్కిటెక్ట్, మరియు విహెచ్పి కి చెందిన చంపత్ రాయ్ జి కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇంజనీరింగ్ శ్రేష్ఠతకు నిదర్శనంగా తీర్చిదిద్దడం లో వారి తిరుగులేని మద్దతు కీలకమైంది. ఇది వెయ్యి సంవత్సరాల పాటు నిలిచిఉండేలా రూపొందించి , నిర్మించబడింది అని అన్నారు.

ఇంజినీరింగ్ అద్భుతం గురించి లార్సెన్ టూబ్రో హోల్-టైమ్ డైరెక్టర్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం వి సతీష్ మాట్లాడుతూ, శ్రీరామ జన్మభూమి మందిర్ రూపకల్పన మరియు నిర్మాణంలో, ఖచ్చితత్వం, ఆవిష్కరణ మరియు మరియు కాలాతీత నైపుణ్యం ను లార్సెన్ టూబ్రో ఉపయోగించింది. ఉపయోగించిన ప్రతి రాయి , ప్రతి క్లిష్టమైన చెక్కడం దేవాలయాన్ని మాత్రమే కాకుండా, ఇంజనీరింగ్ శ్రేష్ఠత యొక్క శాశ్వతమైన కళాఖండాన్ని రూపొందించడంలో మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది... అని అన్నారు.

# హాలిడే లిస్ట్లో దుబాయ్దే అగ్రస్థానం



ఈ సంవత్సరం దుబాయ్ మీ హాలిడే లిస్ట్లో అగ్రస్థానంలో ఉండటానికి మరిన్ని కారణాలను అందించడానికి సిద్ధంగా ఉంది. ఉల్లాసకరమైన ఇండోర్ మరియు అవుట్డోర్ అడ్వెంచర్లతో పాటు ఏరియల్ మరియు నీటి అడుగున విహారయాత్రలతో థ్రిల్స్ పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. సందర్శకులు, అన్నీ కలిపిన ప్రీ-పెయిడ్ కార్డ్, దుబాయ్ పాస్తో తమ అనుభవాన్ని పెంచుకోవచ్చు. ఈ దుబాయ్ పాస్ 33 ముఖ్య ఆకర్షణలకు నగదు రహిత, సౌకర్యవంతమైన లభ్యతను అందిస్తుంది.

గ్రీన్ ప్లానెట్ 3,000 కంటే ఎక్కువ మొక్కలు, పక్షులు మరియు జంతువులను కలిగి ఉన్న బయో-డోమ్ హోమ్. మోషన్గేట్ దుబాయ్ యువతను ఉర్రూతలూగించే రీతిలో వినోదాన్ని అందిస్తుంది. దుబాయ్ వివిధ వాటర్ పార్కులను కలిగి ఉంది. ఇవి అన్ని వయసుల సందర్శకులకు సరిపోయేలా రైడ్లు మరియు వాటర్స్లైడ్లను కలిగి ఉన్నాయి. గ్లోబల్ విలేజ్ కొరియా నుండి ఖతార్ వరకు 90 సంస్కృతులను ఒకచోట చేర్చింది.

దుబాయ్ ఒక డైనమిక్ అడ్వెంచర్ హబ్, హట్టా హైకింగ్ ట్రయల్స్ను అన్వేషించడం నుండి డీప్ డైవ్ దుబాయ్లోని ప్రపంచంలోని లోతైన స్విమ్మింగ్ పూల్లోకి డైవింగ్ చేయడం వరకు విభిన్న అనుభవాలను అందిస్తోంది. దుబాయ్ మెరీనాలో ప్రపంచంలోనే అత్యంత పొడవైన అర్బన్ జిప్లైన్ని ప్రయత్నించినా లేదా గంభీరమైన ఎడారి దిబ్బలపై క్వాడ్ బైకింగ్ చేసినా, హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ని చేసినా లేదా దుబాయ్ ఆటోడ్రోమ్లో మోటర్స్పోర్ట్స్ అడ్వెంచర్ చేసినా వినూత్న అనుభవాలకు భరోసా అందిస్తుంది.

# అమెజాన్ ఫ్యాషన్ హర్ పల్ ఫ్యాషనబుల్

బెంగుళూరు : కొత్త సంవత్సరం ముంగిట నిలిచిన తరుణంలో, అమెజాన్ ఫ్యాషన్ పై లేటెస్ట్ ట్రెండ్లలో 1200లకు పైగా బ్రాండ్లకు చెందిన 45 లక్షలకు పైగా స్టైల్స్ మీకోసం ఎదురు చూస్తున్నాయి. అమెజాన్ ఫ్యాషన్, ఆన్-ట్రెండ్ పీస్ఏల కోసం సునాయాసంగా షాపింగ్ చేసుకునేందుకు అందుబాటులో ఉండే వన్-స్టాప్ షాప్ అమెజాన్ ఫ్యాషన్. అందుబాటులో ఉంది. అందునా గోల్డెన్ ప్యారడైజ్ లోకి అడుగు పెట్టండి, మీ లుక్ఏకు బంగారు వన్నె శోభను పెంచేట్లు చేయండి. పెరెన్నియల్ ఫ్లోరల్స్లోని చిరకాలం నిలిచే సౌందర్యాన్ని స్వంతం చేసుకోండి లేదా ఆల్ వైట్ లోని ఠీవితో కూడిన సొబగుతో మిరుమిట్లు గొలపండి. మోనోక్రొమాటిక్ తో రంగుల కళలో ప్రావీణ్యం సంపాదించండి లేదా కాంతులీనే గ్లిట్టరాటీ ట్రెండ్ఏతో మీలోని డిస్కో దీవా వెలికి తీయండి. పొగడ్తలు పొందగల ఆకర్షణనిచ్చే టచ్ కోసం, గ్లామ్ న్యూట్రల్స్ యొక్క చిక్ వరల్డ్ఏను ఎక్స్ప్లోర్ చేయండి. మీ రంగుల పళ్ళానికి మెరుపును జోడించండి, లేదా సమ్మోహితమయ్యేలా చేసే వాంప్ చిక్తో మీ లోలోపలి రహస్యాన్ని ఒక మార్గంలో ముందుకు నడపండి. యునైటెడ్ కలర్స్ ఆఫ్ బెనెటన్, వెరా మోడా, వ్యూమా, ఫాస్సిల్, మైగ్లామ్, మైకేల్ కార్స్, టైటన్, బాత్ అండ్ బాడీ వర్క్స్, పాకో రబన్నె, జస్ట్ హర్బ్స్, తదితర బ్రాండ్ల వంటి వాటితో 2024 యొక్క హాటెస్ట్ స్టైల్సుతో మీ కథకు రంగులద్దండి.

## వింగ్స్ ఇండియా 2024లో బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్

# లీడర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



హైదరాబాద్ - భారతదేశంలోని అతిపెద్ద ఇంక్యుబేషన్ సెంటర్ టి-హబ్ నుండి పాల్గొనేవారి కోసం వింగ్స్ ఇండియా 2024లో బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్షిప్ డెవలప్మెంట్ (బిల్డ్) ప్రోగ్రామ్ 2023-24 కోసం ప్రాంతీయ ఫైనల్లను నిర్వహించింది. భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమంలో, టి హబ్ నుండి ఎంపిక చేసిన స్టార్టప్ వ్యవస్థాపకులు మరియు విద్యార్థులు ఏరోస్పేస్ మరియు రక్షణ, సాంకేతికత, సామాజిక ప్రభావం మరియు సుస్థిరతలో వారి వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు.

బోయింగ్ ఇండియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మాట్లాడుతూ, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ కమ్యూనిటీల నుండి ఆవిష్కరణలు మరియు ఆలోచనలను పెంపొందించడానికి ఒక వేదికను అందించడంలో సహాయం చేయడంలో భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వారి అద్భుతమైన మద్దతు కోసం మేము చాలా కృతజ్ఞతలు తెలువుతున్నాము. వ్యూహాత్మక పరిశ్రమ-విద్యా భాగస్వామ్యాలు మరియు సహకారాల ద్వారా ప్రారంభ నుండి పరిపక్వత దశల వరకు వారి క్లిష్టమైన ప్రయాణంలో స్టార్టప్ కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడానికి బోయింగ్ కట్టుబడి ఉందన్నారు.

# అయోధ్య భక్తులకు స్పైస్ జెట్ బంపరాఫర్..



అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని అయోధ్యను దర్శించుకునే భక్తుల కోసం పలు విమానయాన సంస్థలు భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్ జెట్ అయోధ్యలో రామ మందిరాన్ని దర్శించుకునే భక్తుల కోసం విమాన ఛార్జీలపై రాయితీలు అందిస్తున్నట్లు ప్రకటించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో భక్తులు రామ మందిర దర్శన కోసం విమాన టికెట్ను ప్రారంభ ధర రూ. 1622గా నిర్దేశించింది. నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులు బుక్ చేసుకున్న తేదీని మార్చుకోవచ్చని, ఇందుకోసం ఎటువంటి అదనపు ఛార్జీలు చెల్లించే అవసరం లేదని తెలిపింది.

ఫిబ్రవరి 1 నుంచి దేశంలో చెన్నై, అహ్మదాబాద్, ఢిల్లీ, ముంబై,బెంగళూరు, జైపూర్, పాట్నా, దర్భంగా నుంచి నేరుగా అయోధ్యకు వెళ్లేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. ఇక అయోధ్య నుంచి వారి నివాస ప్రాంతాలు చేరుకునేందుకు వీలుగా కొత్త విమానాల్ని అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించింది. ప్రపంచంలోని పలు దేశాల నుంచి దాదాపు 200 విమానాల్లో అయోధ్యకు చేరుకునే సౌకర్యం ఉంది. భారత్లో ప్రారంభ విమాన టికెట్ ధర రూ. 5000 ఉండగా.. ఇతర దేశాల నుంచి అయోధ్యకు చేరుకునేందుకు విమానయాన సంస్థను బట్టి టికెట్ ధర మారుతుంది. కానీ, స్పైస్జెట్ మాత్రం ప్రత్యేక ఆఫర్ కింద రూ. 1622కే అందిస్తుంది. జనవరి 22 నుంచి జనవరి 28 మధ్య బుక్ చేసుకుంటే జనవరి 22 నుంచి సెప్టెంబర్ 30 లోపు మీరు ఎప్పుడైనా ప్రయాణించవచ్చు. అవకాశాన్ని బట్టి తేదీలను మార్చుకోవచ్చని స్పైస్ జెట్ యాజమాన్యం ప్రకటించింది.

జీ-సోనీ విలీనం రద్దు..

# రూ. 83 వేల కోట్ల డీల్ క్యాన్సిల్..!

సోనీ ), జీ ఎంటర్టైన్మెంట్ మధ్య రెండేళ్లకు పైగా సాగుతున్న విలీన ప్రక్రియ ఓ కొలిక్కి రాలేదు. విలీనానికి గడువుగా విధించుకున్న రెండేళ్ల గడువు ముగియడంతో జీ ఎంటర్టైన్మెంట్తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్టైన్మెంట్ (గతంలో సోనీ పిక్చర్స్ నెట్వర్క్ ఇండియా) రద్దు చేసుకుంది. నిజానికి ఈ గడువు 2023 డిసెంబర్ 21తోనే ముగిసింది. అయితే ఇరు సంస్థలూ మరో నెల రోజులు ఆ గడువును పొడిగించుకున్నాయి

జనవరి 21వ తేదీ లోపు విలీన ప్రక్రియ పూర్తి కావాలని నిర్ణయించుకున్నాయి. అయినప్పటికీ ఇరు సంస్థల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ విలీన ఒప్పందం రద్దయినట్టు సోనీ సంస్థ ఈ రోజు (సోమవారం) జీ సంస్థకు లెటర్ పంపినట్టు తెలుస్తోంది. దీంతో 10 బిలియన్ డాలర్ల (రూ. 83 వేల కోట్లు) విలీన ఒప్పందం రద్దయిపోయింది. 2021లో ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం జీ-సోనీ విలీన సంస్థను పునీత్ గోయెంకా నడిపించాల్సి ఉంది. అయితే పునీత్పై నిధుల మళ్లింపు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇతర సంస్థల్లో ఆయన కీలక పదవులు చేపట్టడం కుదరదని సెబీ నిషేధం విధించింది.

Muthoot Money

**GOLD AUCTION NOTICE** GSTN - 37AABCM5816A1ZU

Registered Office: Muthoot Money Limited, Corporate office, #3-6-2/1/1, 3th Floor, Grandpa's Royal Mansion, Hyderabad, Telangana 500029

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 30.01.2024, 10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరుపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

2 వ వేలం తేదీ: 31.01.2024, 10:00 AM, వేలం జరుగు చిరునామా: Muthoot Money Ltd,2-134, Ground Floor, Shantipuram, Opp: Government Hospital, Shantipuram Post and Mandal,Chitoor Dist - 517 423, Andhra Pradesh

MULAKALACHERUVU(0006):-MAL-1,MAL-10,MAL-11,MAL-19,MAL-42,MAL-71,MAL-91,MAL-92,MAL-98,MAL-104,MAL-116,MAL-134,MAL-135,MAL-136,MAL-138,MAL-182,MAL-211,MAL-213,MAL-240,MAL-242,MHL-2,MHL-3,MHL-10,MHL-11,MSL-7,MSL-15,MSL-23,MSL-27,MSL-30,MSL-36,MSL-45,MSL-70,MSL-108,MSL-109,MSL-114,MSL-115,MSL-116,MSL-139,MSL-152,MSL-159,SHANTIPURAM(0056):-MAL-4,MAL-5,MHL-15,MSL-18,MSL-20,MSL-31,MSL-45,MSL-69,MSL-101

Spurious and Low quality ornaments : MULAKALACHERUVU(0006):- MSW-799,MSW-170

2 వ వేలం తేదీ: 31.01.2024, 12:00 PM, వేలం జరుగు చిరునామా: Muthoot Money Ltd.,67/95-8, Akkayappalli, Revenue Ward No: 67, Kadappa - 516 003, Andhrapradesh

Spurious and Low quality ornaments : ALANKHANPALLI(0057):- MSW-117,MSW-118

Note: Customers can release the gold ornaments before the auction date (30.1.2024).
Note: Bidders are requested to produce Identity Card / Pan Card No./ GST Certificate. (Incase Registered Dealers) Successful bidders should transfer the full auction amount by RTGS

Place : THIRUPATHI
Date : 23.01.2024

For Muthoot Money Limited,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad – 62

# భద్రాచలం ఆలయానికి ఆహ్వానం అందలేదు : వీహెచ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం గురించి కాంగ్రెస్ సీనియర్ నేత వీ.హనుమంత రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ సభ్యులు భద్రాచలం ఆలయ నిర్వాహకులను ఆహ్వానించలేదని మండిపడ్డారు. భద్రాద్రి రాములోరి ఆలయంపై వివక్ష ఎందుకు చూపారో అర్థం కావడం లేదన్నారు.

దేవుని వద్ద రాజకీయాలు తగవని ఆయన సూచించారు. అయోధ్య తర్వాత అంతటి చరిత్ర కలిగిన దేవస్థానం భద్రాచలం అని వీహెచ్ గుర్తుచేశారు. భద్రాచలాన్ని దక్షిణ అయోధ్యగా పిలుస్తారని వెల్లడించారు. అలాంటి స్వామివారిని అయోధ్య ఆలయ ట్రస్ట్ సభ్యులు మరచిపోవడం సరికాదన్నారు. భద్రాద్రి ఆలయానికి ఆహ్వానం రాకపోవడానికి కారణం ఉందని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వీహెచ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉండడంతోనే భద్రాద్రి రాములోరికి ఆహ్వానం అందలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ సభ్యులు కావాలనే ఆహ్వానించలేదని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సూచనల మేరకే ట్రస్ట్ సభ్యులు అతిథులను ఆహ్వానించారని పేర్కొన్నారు. భద్రాద్రి రాములోరిని అయోధ్య ట్రస్ట్ సభ్యులు పిలవలేదని వీహెచ్ చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.



# అయోధ్య బాల రామయ్య

## రోజువారీ పూజ షెడ్యూల్ ఇదే..
## నేటినుంచి సామాన్య భక్తులకు దర్శనం భాగ్యం



అయోధ్య ... అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం కనుల పండువగా ముగిసింది. రామజన్మభూమిలోని ఆలయంలో రామ్లల్లా భక్తులకు దర్శనమిచ్చారు. ఇక మంగళవారం నుంచి సామాన్య భక్తులకు దర్శనం భాగ్యం కలుగనున్నది. ఈ క్రమంలో రామ మందిరంలో రోజువారీ పూజా కార్యక్రమాలకు సబంధించిన విధివిధానాలు, షెడ్యూల్ ఖరారు చేశారు. శ్రీరామోపాసన పేరుతో కోడ్ను రూపొందించారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి పూజలు, అలంకరణకు సన్నాహాలు మొదలవుతాయి. వేకువ జామున 4గంటలకు రామ్లల్లాను మేల్కొలువుతారు. ఇంతకు ముందు ఐదుసార్లు హారతి ఇవ్వగా.. భవిష్యత్లో అనే కూడా అలాగే కొనసాగనున్నది.

**రోజుకో రంగులో వస్త్రాలంకరణ..**

శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ రామ్లల్లాకు ప్రతిగంటకు పండ్లు, పాలు అందించనున్నది. ఆలయం ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి రాత్ర 10 గంటల వరకు తెరిచి ఉంటుంది. ప్రస్తుతం ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తుండడంతో దర్శనానికి 14 నుంచి 15గంటలు పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. స్వామివారి వస్త్రాలంకరణ, వస్త్రాల రంగు రోజును బట్టి ఉంటుందని పండితులు తెలిపారు. 1949 నుంచి కొనసాగుతున్న సంప్రదాయం కొనసాగుతుందని తెలిపారు. రామ్లల్లాకు సాధారణ రోజుల్లో సోమవారం తెలుపు రంగు వస్త్రాలు, ప్రత్యేక సందర్భాల్లో పసుపురంగు దుస్తుల్లో అలంకరణ చేస్తారు. మంగళవారం ఎరువు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసువు, శుక్రవారం లేత పసువు, క్రీమ్ కలర్ దుస్తులు, శనివారం నీలం, ఆదివారం గులాబీ రంగు వస్త్రాలను అలంకరిస్తారు. బాల రాముడి కోసం వుణేలోని హెరిటేజ్ అండ్ హ్యాండ్ వీవింగ్ రివైవల్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి చేనేత వస్త్రాలను అయోధ్య ట్రస్ట్ అందించనున్నది.

**రెండు గంటలు బాల రాముడికి విశ్రాంతి..**

ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం (జనవరి 23) నుంచి బ్రహ్మ ముహూర్తంలో 3 గంటల నుంచి గర్భగుడి శుద్ధి, పూజ, అలంకరణకు సన్నాహాలు చేస్తారు. 3.30 నుంచి 4 గంటల వరకు, బాల రాముడిని, శ్రీయంత్రాన్ని మేదమంత్రాలతో మేల్కొలువుతారు. అనంతరం మంగళ హారతి ఉంటుంది. అనంతరం కుంకుమార్చన, అలంకారం ఉంటుంది. ఆ తర్వాత శృంగార హారతి ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం ఒంటిగంటకు భోగ్ హారతి కార్యక్రమం ఉంటుంది. ఆ తర్వాత రెండు గంటల పాటు దర్శనాలను నిలిపివేస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్ర 10 గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయి. సాయంత్రం ఏడు గంటలకు మరోసారి హారతి ఉంటుంది.

**అయోధ్య బాలరాముడి దర్శన సమయాలివే...**
**ఆన్లైన్ బుకింగ్ ఇలా..**

అయోధ్య. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దివ్యమైన ముహూర్తంలో అభిజిత్ లగ్నంలో ప్రధాని మోదీ చేతులమీదుగా విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు , సాధువులు, వివిధ రంగాలకి చెందిన వ్యక్తులు, భక్తులు హాజరు అయ్యారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సామాన్య ప్రజలు రావొద్దని ఆలయ ట్రస్ట్ సభ్యులు కోరారు. భారీగా భక్తులు రావడం వల్ల భద్రతా సమస్యలు ఏర్పడతాయని పేర్కొన్నారు . జనవరి 23 నుంచి బాలరాముడి దర్శనం ప్రతిఒక్కరు చేసుకోవచ్చని ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రకటించారు. అయోధ్యలో బాలరాముడి దర్శనం వివరాలు, హారతి ఇచ్చే సమయం వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తమ వెబ్సైట్లో పొందిపరిచింది. వాటి వివరాలు:

దర్శన వేళలు : ఉదయం 7 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటలు నుంచి రాత్ర 7 గంటల వరకు భక్తులు దర్శనం చేసుకోవచ్చు. జాగరణ హారతి : ఉదయం 6.30 గంటలకు (ఒక రోజు ముందుగానే భక్తులు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది) సంధ్యా హారతి: రాత్ర 7.30 గంటలకు (అందుబాటును బట్టి అదే రోజు బుక్ చేసుకునే సదుపాయం ఉంటుంది). రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక గుర్తింపు కార్డును చూపించాలి.

హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇవ్వనున్నారు. కానీ అవి పరిమితంగా మాత్రమే జారీ చేస్తారు. ఆన్లైన్లో కానీ ఆలయం వద్దకానీ పాస్ ని తీసుకోవచ్చు. పాస్ లు కలిగిన వారిని మాత్రమే హారతి కార్యక్రమానికి అనుమతిస్తారు. అయితే పదేళ్లలోవు పిల్లలకు మాత్రమే మినహాయింపు ఉంది.

బాలరాముడి దర్శనం/హారతి పాస్లకు ఆన్లైన్ బుకింగ్ చేయు విధానం

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రవేశ పెట్టిన అధికారిక వెబ్సైట్ కు వెళ్లాలి. మీ మొబైల్ నంబర్ తో లాగ్ ఇన్ అవ్వాలి. తర్వాత అదే నెంబర్ కు ఓటీపి వస్తుంది. వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే మీ రిజిస్ట్రేషన్ నమోదు పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్లోకి వెళ్లి మీ పూర్తి వివరాలు, చిరునామా వంటివి ఎంటర్ చేయాలి.

ఆ తర్వాత హారతి/దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకోవాలి. పాస్ కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్లో మీ పాస్లు తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.

## కల్వకుంట్ల కవితకు
# పొన్నం ప్రభాకర్ కౌంటర్

- అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న కవిత
- అధికారంలో ఉన్నప్పుడు ఆలోచన రాలేదా? అని ప్రశ్నించిన పొన్నం
- పూలే తమకు సర్వదా స్మరణీయుడని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ డిమాండ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన శైలిలో స్పందిస్తూ ఆమెకు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కవిత కోరడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలనే ఆలోచన రాలేదా? అని ఎద్దేవా చేశారు. పూలే తమకు సర్వదా స్మరణీయుడని పొన్నం ప్రభాకర్ చెప్పారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆయన సలిపిన పోరాటం తమకు ఆదర్శమని... అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కు ప్రజాభవన్ అనే పేరు పెట్టుకున్నామని తెలిపారు. బీసీలను వంచించిన మీరా బీసీల గురించి మాట్లాడేదని పొన్నం ప్రశ్నించారు. మీ నియంతృత్వ పాలనకు ఎదురు తిరిగితే జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ ను ఒక బీసీ మహిళ అని కూడా చూడకుండా ఏడిపించింది మీరు కాదా? అని ప్రశ్నించారు. తాను కూడా ఉద్యమకారుడినే అని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్ పదవులను బీసీలకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

# సోయి తప్పి మాట్లాడుతున్న అధికార పార్టీ నేతలు

**మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి, మంత్రులు అధికారంలో ఉన్నామన్న సోయి తప్పి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తే ఆ పార్టీ నేతలకు అసహనం పెరుగుతోందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఎప్పుడేం మాట్లాడుతారో ఆయనకు తెలియదని విమర్శించారు. నవంబర్ నుంచి విద్యుత్ బిల్లులు కట్టొద్దని కోమటిరెడ్డి చెప్పిన విషయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారన్నారు. కేటీఆర్ నిజం చెబితే కోమటిరెడ్డి చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కోమటిరెడ్డిని కాంగ్రెస్లోనే కోవర్టు అని.. ఆ పార్టీ నేతలే అంటారని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి కాంగ్రెస్లోనే ఉంటూ.. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అయిన తన తమ్ముడికి ఓట్లేయమని చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆయన బీఆర్ఎస్ను 39 ముక్కలు చేస్తానని అంటున్నారని.. బీఆర్ఎస్ను అంతం చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. కోమటిరెడ్డి అధికారిక రివ్యూకి వెళ్లి అనవసర విషయాలు మాట్లాడారన్నారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్లో చెప్పులు పెట్టే పాత రోజులు మళ్ళీ వచ్చాయని గుర్తుచేశారు. రైతుబంధు ఇంకా రాకపోవడంపై అన్నదాతల్లో ఆందోళన ఉందన్నారు. కాంగ్రెస్కు అధికారం ఇచ్చింది పార్టీలను చీల్చడానికి కాదని.. ప్రజలే కాంగ్రెస్ను త్వరలో చీల్చి చెండాడుతారని హెచ్చరించారు. నిరసనలకు తాము తొందర పడటం లేదు.. ప్రజలే సమస్యలపై రోడ్లపైకి వచ్చి నిరసన చేపడుతున్నారని జగదీష్ రెడ్డి అన్నారు.

## పార్టీకి.. ప్రభుత్వానికి
# సమన్వయ లోపం వల్లే ఓటమి

- అభూత కల్పనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- ఇచ్చిన హామీలకు పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోంది
- మేము ఇంకా మొదలు పెట్టలేదు.. తట్టుకోలేరు
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి
- నల్లగొండ లోక్సభ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ అన్నారు. సోమవారం నల్గొండ లోక్సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు మొదలవుతాయన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టలేకపోయామన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలిక్కి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని, అయినా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు.

ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండిపడ్డారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరిని, మీమాంసను వీడాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని సూచించారు. కోమటి రెడ్డి గత నవంబర్లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారన్నారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డికే పంపించాలన్నారు. సాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దావురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీఆర్ఎస్ను కాలుస్తారట అంటూ వ్యాఖ్యలు చేశారు. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ – బీజేపీ అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. అదానీని రాహుల్ దొంగ అన్నారని.. రేవంత్ దొర అంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు

# ఈ నెలా పాత పెన్షనే

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలన్నర
- హామీలపై స్పష్టత లేని వైనం




తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి నెలన్నర గడుస్తున్నది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారంటీల అమలును గాలికొదిలేసింది. గృహజ్యోతి, పింఛన్ల పెంవు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల ఊసే ఎత్తడంలేదు. గ్యారంటీలను అమలుచేయడానికి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ.. విధివిధానాలను ఇంకా ఖరారుచేయలేదు. అసలు ఆ పథకాలను ఎప్పుడు అమలుచేస్తారా అని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఈక్రమంలో ఆసరా పింఛన్లపెంవుపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పాత పద్ధతిలోనే విడుదల చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒకట్రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేయనున్నారు. ప్రస్తుతం సాధారణ పెన్షన్ రూ.2,016, దివ్యాంగ పింఛను రూ.3,016 వస్తున్నది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సాధారణ పింఛనును రూ.4 వేలు, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ను రూ.6 వేలు చేస్తామని ప్రకటించారు. ఆ హామీ ఎప్పటి నుంచి నెరవేరుతుందనే స్పష్టత లేకపోవడంతో పాత తరహాలోనే పింఛన్లను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 15,98,729 మంది వృద్ధులు, 15,60,707 మంది వితంతువులు, 5,03,613 మంది దివ్యాంగులు, బీడీ కార్మికులు 4,24,585 మంది, ఒంటరి మహిళలు 1,42,394, గీత కార్మికులు 65,307, చేనేత కార్మికులు 37,145, హెచ్ఐవీ బాధితులు 35,998.. ఇలా వివిధ వర్గాలవారు మొత్తం 43,96,667 మంది పింఛన్లు పొందుతున్నారు. వీరికోసం ప్రతినెలా రూ.వెయ్యి కోట్లు ఖర్చవుతోంది. ఇక, రైతుబంధు విషయంలో కూడా ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తున్నది. ఎన్నికల నాటికే పంటసాయం పెట్టుబడి డబ్బు సమకూరినప్పటికీ.. ఇప్పటివరకు రైతులకు ఆ మెత్తాన్ని అందిచంలేదు.

# కర సేవకుల పోరాట ఫలితమే మందిర నిర్మాణం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కర సేవకుల పోరాట ఫలమే అయోధ్య రామ జన్మభూమి మందిర నిర్మాణం అని గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అయోధ్యలో శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయం విజయ భవన్ దగ్గర వైభవంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు రాములవారి విగ్రహాలకు ప్రత్యేక వూజలు నిర్వహించారు. రాములవారి ఆశీస్సులతో దేశంలో రామరాజ్యం స్థాపన జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయోధ్య రామ జన్మభూమి కోసం పోరాడిన విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షులు అశోక్ సింగల్ గారు ధన్యులని కొనియాడారు. సింగల్ గారు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ గారికి పోలీసులు గౌరవ వందనం అందజేశారు. తదనంతరం ఎల్ఈడి ద్వారా అయోధ్య నుంచి ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా టీవీలు వీక్షిస్తూ తలపై అక్షింతలు వేసుకొని స్వామివారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంతో పాటు పరిసర ప్రదేశాలన్నింటిని అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాషాయ జెండాలు తోరణాలతో ప్రత్యేక శోభను సంతరించారు.

కార్యక్రమం నిర్వహిస్తున్నంత సేవు జై శ్రీరామ్ నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. భక్తిశ్రద్ధలతో శ్రీరామ జపం చేస్తూ భజనలు పూర్తి చేశారు. అనంతరం మిఠాయిలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి శ్రీ సత్యం జీ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి పండరినాథ్, నాయకులు జగదీశ్వర్, పగుడాకుల బాలస్వామి, శివరాములు, వాణి సక్కుబాయి, వీరేష్, జీవన్, తిరుపతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంకులు అధిగమిస్తాం

- అవహేళనలు, ఆటుపోట్లు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదు
- సవాళ్లను స్వీకరించాం, నిలబడి ప్రజలను కూడగట్టాం
- గెలిస్తే పొంగిపోలే .. ఓడితే కుంగిపోలే
- బిఆర్ఎస్ నేతల స్పష్టీకరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సవాళ్లు తమకు కొత్త కాదని బి ఆర్ ఎస్ నేతలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని పేర్కొన్నారు. తెలంగాణ భవన్ లో సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ స్పీకర్ మధుసూధనాచారి , ఎంపీ బడుగుల లింగయ్య , మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి , మాజీ కార్పోరేషన్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎన్నికల్లో తాము కేవలం 1.8 శాతం ఓట్లు,సుమారు 4 లక్షల ఓట్లతో మాత్రమే వెనకబడి ఓడిపోయాం అన్నారు. ప్రజలు నిర్ద్వంగా తిరస్కరించినట్లు కాంగ్రెస్ బీఆర్ఎస్ నేతల మీద దాడులు, ఇళ్ల మీద దాడులు, ఇళ్ల ముందు బాంబులు కాల్చడం వంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు అమలు గురించి మాట్లాడకుండా గత ప్రభుత్వం మీద బురదజల్లడం మీదనే దృష్టి సారిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నుండి మంత్రులు ఎమ్మెల్యే దాకా అదే విధంగా వ్యవహరిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలపై 125 గంటల సమీక్ష, పదేళ్ల పాలనలో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలపై చర్చ, అభిప్రాయ సేకరణ, ఫిబ్రవరి మొదటివారం నుండి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహిస్తాం. వచ్చిన అభిప్రాయాల మేరకు భవిష్యత్ లో బాధ్యతగా నడుచుకుంటాం. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్ష .బీజేపీ నేత బండి సంజయ్ కూడా కాంగ్రెస్ తో కలిసి బీఆర్ఎస్ పార్టీని కనుమరుగు చేద్దాం అంటున్నాడు. బండి సంజయ్ ఓడింది బీఆర్ఎస్ పార్టీ చేతిలో అన్న విషయం గుర్తుంచుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించబోయేది బీఆర్ఎస్ పార్టీ అన్నది బండి సంజయ్ గుర్తుంచుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు ప్రత్యేక నోటిఫికేషన్లు విడుదల చేయడమే కాంగ్రెస్, బీజేపీ మైత్రిని తెలియజేస్తున్నది. విధ్వంసమైన తెలంగాణ గరీబోళ్ల కోసం వుట్టినజెండా గులాబీ జెండా. నెత్తురుపారిన నేల మీద నీళ్లు పారించిన చరిత్ర గులాబీజెండాది అని పేర్కొన్నారు.

# బీసీల డిమాండ్లు నెరవేర్చాలి

- బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
- ఈ నెల 29న ఛలో కడప.. భారీ బహిరంగ సభ
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రం – రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని అన్నారు. ఈ డిమాండ్లా సాధనకై ఈ నెల 29న ఛలో కడప కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ రోజు కడపలో బి.సి ఉద్యోగుల బహిరంగ సభ నిర్వహించాలని తెలియచేసారు. సోమవారం విద్యానగర్లోని బీసీ భవన్లో బీసీ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సి వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అన్నీ పార్టీలతో చర్చిస్తున్నాం. త్వరలోనే బి.సి లకు మంచి రోజులు వస్తాయన్నారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టారు. బి.సి బిల్లు కు మద్దతుగా 14 పార్టీలు మద్దతు ఇచ్చారు. టి.ఆర్.ఎస్. టి.డి.పి. డి.ఎం.కి, అన్నా డి.ఎం.డి. పి.ఎం.క, సమాజ్ వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, , జనతాదళ్ (యునైటెడ్), జనతా దళ్ కాంగ్రెస్ పార్టీ, నేషన్ లిష్ట కాంగ్రెస్ పార్టీ, అప్నా దళ్, లోక్ దళ్ పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకపోవడంతో బిల్లు పాస్ కాలేదు. బిజెపి పార్టీ బీసీ బిల్లుకు తమ విధాన ప్రకటన చేయాలని డిమాండ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో వీర భద్రయ్య, రామకృష్ణ, శ్రీ హరి, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, టి. రాజ్ కుమార్, నందా గోపాల్, ఉదయ్ నేత, నాగుల శ్రీనివాస్, జయంతి, వాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను తొలగిస్తూ ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



- ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన అంగన్వాడీలు
- అర్ధరాత్రి దీక్షను భగ్నం చేసిన పోలీసులు
- ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగడం దారుణమన్న చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఛలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, విజయవాడ ధర్నాచౌక్ వద్ద అర్ధరాత్రి వేళ అంగన్వాడీల దీక్షను పోలీసులు భగ్నం చేశారు. అంగన్వాడీలను అక్కడ్నించి బలవంతంగా తరలించారు. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్పందించారు. అంగన్వాడీలను తొలగిస్తూ ప్రభుత్వం చర్యలకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై రోడ్డెక్కిన అంగన్వాడీలపై ప్రభుత్వం ప్రతీకార చర్యలకు దిగడం దారుణమని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం తన సహజసిద్ధమైన వేధింపులు, కక్ష సాధింపు పద్ధతులను అంగన్వాడీలపైనా ప్రయోగించడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం అని చంద్రబాబు విమర్శించారు. నిరసనలను అణచివేయడం, అనైతిక పద్ధతిలో సమ్మెను విచ్ఛిన్నం చేయడం కంటే, ఆ సమయాన్ని సమస్య పరిష్కారంపై పెడితే ఇప్పటికే ఫలితం వచ్చి ఉండేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి తన అహాన్ని పక్కనబెట్టి అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

# షర్మిలమ్మ చంద్రబాబు చివరి అస్త్రం, మోసపోవద్దు

- అంబేద్కర్ విగ్రహం పెడితే కూల్చేస్తామని టీడీపీ అక్కసు కక్కుతుంది : ఎంపీ నందిగామ సురేష్
- 14 ఏళ్ల పరిపాలించి వ్యక్తి కనీసం 10 మందికి ఉపయోగపడే పని ఒక్కటైనా చేశారా : ఎంపీ మోపీదేవి

చీరాల, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమం చీరాల్లో నిర్వహించారు. వైయ్సార్ సీపీ చీరాల నియోజకవర్గ సమన్వయకర్త కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో బస్సుయాత్ర ఘనంగా జరిగింది. ఆ కార్యక్రమంలో పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, మంత్రి మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో గత నాలుగున్నరేళ్లుగా మనం ఎంతో సంతోషంగా ఉన్నామని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా నిలబడి నేనున్నాను అని చెప్పిన నేత జగనన్న అని ఎంపీ నందిగామ సురేష్ చెప్పారు. 14ఏళ్లు అనుభవం ఉందనే చెప్పుకునే చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎం చేశాడని ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో 12శాతం ఉన్న పేదరికాన్ని 5శాతానికి తగ్గించగలిగామని చెప్పారు. పేదలకోసం పని చేస్తున్న ప్రభుత్వం జగనన్నదే అని అన్నారు. పెత్తందారులకు కొమ్ము కాసేందుకు మారిపోయానని మారువేషం వేసుకుని చంద్రబాబు అధికారం కోసం వచ్చి అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు నమ్మవద్దని సూచించారు. అంబేద్కర్ విగ్రహం పెడితే కూల్చేస్తామని టీడీపీ అక్కసు కక్కుతుందని మండిపడ్డారు. విగ్రహం తాకటమంటే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలను తాకినట్టేనని, తాకి చూడమని ఛాలెంజ్ చేశారు.

***14 ఏళ్ల పరిపాలించి వ్యక్తి కనీసం 10మందికి ఉపయోగపడే పని ఒక్కటైనా చేశారా:ఎంపీ మోపీదేవి***

సీఎం జగ్ ఎప్పుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ఆ దిశగా అడుగులు వేస్తారని ఎంపీ మోపిదేవి అన్నారు. పేదల ఆత్మస్థైర్య పెంచాలనే తాపత్రయం పడుతుంటారని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు ఎవత్తూ మరలా జగనన్నేరావాలని నినాదిస్తున్నారని అన్నారు. 14 ఏళ్ల పరిపాలించి వ్యక్తి కనీసం 10మందికి ఉపయోగపడే పని ఒక్కటైనా చేశారా అని ప్రశ్నించారు. సీఎం జగన్ పేదలకు సంక్షేమం అందిస్తున్నారని, పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తున్నారని చంద్రబాబు కో తట్టుకోలేక ఆయన్ని దించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అటువంటి జగనన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

***షర్మిలమ్మను అడ్డం పెట్టుకుని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారు:మేరుగు నాగార్జున***



సమాజంలో అసమానతలను తొలగించేందుకు సామాజిక విప్లవాన్ని సృష్టించిన వ్యక్తి జగనన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీలను అవమానించిన వ్యక్తి చంద్రబాబు, అణగారిన వర్గల పై ఎన్సీఆర్బీ రికార్డులు ప్రకారం దాడులో ఆంధ్రప్రదేశ్ మూడవ ఉండేదని అలా బడుగు బలహీనవర్గాలను కించపరిచే వ్యక్తి చంద్రబాబుని ఎద్దేవా చేశారు. కానీ, పేదవాడి కడుపు చూసే వ్యక్తి జగన్ అని ఉద్ఘాటించారు. మా జగనన్న పై తప్పు మట్లాడితే ఎవరినై ఎదురిస్తామని అన్నారు. జగనన్న క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదించిన వ్యక్తి జగన్ అని షర్మిలమ్మ తెలుసుకోవాలని అన్నారు. షర్మిలమ్మ పేరు చెప్పి కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని ప్రజలు మోసపోవద్దని సూచించారు.

# సీఎం జగన్ అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటన



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండలో మంగళవారం పర్యటించనున్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లోకి నగదు సీఎం వైఎస్ జగన్ జమ చేయనున్నారు. ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకుని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కింద బటన్ నొక్కి డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తారు. కార్యక్రమం అనంతరం బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన బెజవాడ



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జై శ్రీరామ్ నినాదాలతో బెజవాడ మారు మోగింది. ప్రపంచ వ్యాప్తంగా ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న శుభ ఘడియలు ప్రజలకు ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాటు చేసిన కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ ఎల్ ఈ డీ స్క్రీన్ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. రామ జన్మభూమిలో నిర్మిస్తున్న రామ మందిరం విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఉదయం 5 గంటల నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ వ్యాపారుల యజమానుల ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ సెంటర్ లో భారీ స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, పశ్చిమ నియోజక వర్గ ఎంఎల్ఏ వెలంపల్లి శ్రీనివాసరావు, బీజేపీ విజయవాడ నగర అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, రామ భక్తులు పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అలాగే స్క్రీన్ వద్ద పంచ హారతులు ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు స్వామి వారి ప్రసాదాన్ని, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. నెహ్రూ బొమ్మ సెంటర్ సెంటర్ లో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన స్క్రీన్ పై అయోధ్య శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట ప్రసారాన్ని వేలాది మంది భక్తులు తిలకించి, వులకించారు. ఆ ప్రాంతంలో అంతా రామమయంగా జై శ్రీరామ్...జై శ్రీరామ్ జపంతో మార్మోగింది. ఈ స్క్రీన్ ఏర్పాటు చేసిన నిర్వాహకుల పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మహోత్కర కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సంక్షేమంలో దేశంలోనే ఏపీ అగ్రగామి

- జగన్‌ని మళ్లీ సిఎంని చేసుకుందాం
- మంగళగిరిలో మళ్ళీ పార్టీ జెండాను ఎగరేద్దాం
- గంజి చిరంజీవిని గెలిపిద్దాం
- మంగళగిరి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిగారు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెట్టారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి అన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం గారిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామని ఆయన చెప్పారు. తాడేపల్లిలో సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 2014, 2019 లో గెలిచిన విధంగానే వచ్చే ఎన్నికల్లో కూడా మంగళగిరిలో పార్టీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలకు, నాయకులకు పిలువునిచ్చారు. బీసీ అభ్యర్థి గంజి చిరంజీవిని నియోజకవర్గ సమన్వయకర్తగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియమించారని, ఆయన విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గెలువు కోసం కుట్రలు చేయడంతో పాటు, విష ప్రచారాలు మొదలుపెట్టారని దీనిని దీటుగా ఎదుర్కోవాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తల మీద ఉందని ఆయన చెప్పారు.. నియోజకవర్గంలో పెద్ద ఎత్తన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు అయ్యాయని తెలిపారు.

ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పార్టీ ప్రణాళికలను తయారు చెస్తోందని ఆయన చెప్పారు.

బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఈ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారని, అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఈ పది రోజుల్లో సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహించడానికి పార్టీ నిర్ణయం తీసుకుందని దీనిని



విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలువు నిచ్చారు. ఈ సమావేశానికి మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త గంజి చిరంజీవి, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్సీ మురగుడు హనుమంతరావు, దుగ్గిరాల జడ్పిటిసి దానబోయిన సంతోష్ కృష్ణపారాణి,ఎంపిపి మేకతోటి అరుణ,నియోజకవర్గ పరిశీలకుడు రాపాక శ్రీనివాస్,పార్టీ నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి, వేణుగోపాలరెడ్డి, చిల్లపల్లి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతమైన ఘట్టం వీక్షించాం



శ్రీ శైలం, సూర్య బ్యూరో ప్రతినిధి : అత్యద్భుతమైన ఘట్టం వీక్షించామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి వురంధేశ్వరి అన్నారు. అయోధ్య బాలరాముడు విగ్రహం ప్రాణ ప్రతిష్ట వీక్షణ అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి వురంధేశ్వరి మీడియా తో మాట్లాడుతూ అయోధ్య స్వయం గా వెళ్ళలేక పోయినా దేశం ప్రజలందరూ టివీ మాధ్యమం గా వీక్షించారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమం కోసం ఎంతో నిష్టగా ఉన్నారన్నారు. ఈ వుణ్యఫలం దేశం లోని 144కోట్లమందికి దక్కాలని సంకల్పించారన్నారు. సోమవారం మల్లిఖార్జున స్వామి ని దర్శనం చేసుకున్న అనంతరం ఈ ప్రాంగణంలో అయోధ్య బాలరాముడు ప్రాణ ప్రతిష్ట వీక్షణ చేయడం భగవంతుని ఆశీస్సులుగా భావిస్తున్నానన్నారు. రామభక్తుల సమక్షంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాలుగో విడత ఆసరా ద్వారా 3,518 డ్వాక్రా గ్రూపులలో రూ. 32.12 కోట్లు జమ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పొదువు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా పథకం కొండంత అండగా నిలుస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గంలో నాలుగో విడత ఆసరా ద్వారా 3,518 పొదువు సంఘాల ఖాతాలలో 32 కోట్ల 12 లక్షల 70 వేల 712 రూపాయలు జమ చేయనున్నట్లు తెలిపారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మల్లాది విష్ణు విమర్శించారు. కానీ ఈ ప్రభుత్వం పొదువు సంఘాల అక్కచెల్లెమ్మలందరూ ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తొలి విడత ఆసరా ద్వారా నియోజకవర్గంలో 3,237 గ్రూపులకు గానూ 28 కోట్ల 40 లక్షల రూపాయలు విడుదల చేయగా.. రెండో విడత ద్వారా 3,518 పొదువు సంఘాల ఖాతాలలో 32 కోట్ల 12 లక్షల 70 వేల 712 రూపాయలు., మూడో విడత ద్వారా 3,518 పొదువు సంఘాల ఖాతాలలో 32 కోట్ల 12 లక్షల 70 వేల 712 రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. అలాగే 55 స్వయం సహాయక సంఘాలకు పెండింగ్ లో ఉన్న రూ. కోటి 7 లక్షల 46 వేల 207 నగదును విడుదల చేసినట్లు చెప్పారు. మొత్తంగా నాలుగు విడతలలో 35,388 మందికి 125 కోట్ల 85 లక్షల 58 వేల 343 రూపాయలు అక్కచెల్లెమ్మలకు లబ్ది చేకూర్చినట్లు మల్లాది విష్ణు వివరించారు. రాష్ట్రంలోని ఆడపడుచులందరూ వారి కాళ్లపై నిలబడి వ్యాపారవేత్తలుగా రాణించేలా చేయూతనందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వునరుద్ఘాటించారు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 7వ వార్డులో రూ.25 లక్షలతో ప్రెస్ క్లబ్ భవనం ప్రియు రూ.25 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాలును మంత్రి కారుమూరి సోమ్వారం ప్రారంభించారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తణుకు నియోజకవర్గానికి సంబంధించి జర్నలిస్టుల అభ్యర్ధన మేరకు ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మాణం చేయించామని భవనంలో కావాల్సిన సదుపాయాలను సైతం ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. నా సొంత నిధులతో జర్నలిస్టులకు భీమా సౌకర్యం కలుగచేస్తానని చెప్పారు. బీసీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మంచిని అర్థం చేసుకోవాలని కోరారు. బీసీల పక్షపాతిగా సీఎం జగన్మోహన్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లోను అత్యంత ప్రాధాన్యనిచ్చిన విషయం తెలిసిందేనని చెప్పారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ జర్నలిస్టులు సాంకేతికంగా వస్తున్న మార్పులను ఆకలింపు చేసుకుని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నాణ్యమైన జర్నలిజం ద్వారా యావత్ సమాజాన్ని జాగృతం చేయవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బీవీ రమణ, డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, ఏఈలు డి.రామకిషోర్, ఇ. లక్ష్మీ శిరీష, సీనియర్ జర్నలిస్టులు బెల్లంకొండ బుచ్చిబాబు, పీర్ల కృష్ణమూర్తి, అన్యం శ్రీనివాస్, కొడమంచిలి కృష్ణ, వైఎస్సార్సీపీ



పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య. తూర్పు కావు సంక్షేమ సంఘ అధ్యక్షులు సామంతుల అప్పారావు, కార్యదర్శి దోలా సింహాద్రి, కోశాధికారి ఇ. కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబరు తాడేలు రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఛార్జీలపై ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ 29 నుంచి



విశాఖపట్నం, జనవరి 22: 2024-25 ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల(టారిఫ్) పై ప్రజాభిప్రాయ సేకరణ ఈనెల 29వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్సీ) వారు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సభ్యులు ఠాకూర్ రాంసింగ్, పి.వి.ఆర్.రెడ్డి పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ సంస్థలు ఏపీఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక(ఎఆర్ఆర్), మరియు బహుళ వార్షిక కాల వ్యవధి 2024 నుంచి 2029 నియంత్రణ కాలానికి సంబంధించి నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికలపై జనవరి 29, 30, 31, ఫిబ్రవరి 1 వ తేదీల్లో విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రోజు ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు మరియు రెండు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఇందులో ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో సమర్పించిన నెట్వర్క్ ఆదాయ అవసరాల నివేదికపైన కూడా అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ అధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఏపీట్రాన్స్కో, ఏపీజెన్కో, ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## అంగన్వాడీల తొలగింపు చట్ట విరుద్ధం

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : మాతా, శిశు, గర్భిణీ స్త్రీలు సంరక్షణ కొరకు నిర్దేశించ బడిన అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 42 రోజులుగా సమ్మె చేస్తుంటే చర్చలు జరిపి ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించకుండా పరిధిలో లేని ఎస్మా ప్రయోగించి నేడు తొలగింపు ఉత్తర్వులు జారీ చేయడం చట్ట విరుద్ధం అని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మూకల అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్ వెంకట్రావు లు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించారు. పాదయాత్రలో అందరకు ఆశలు కల్పించి నట్లే అంగన్వాడీ లకు కూడా పొరుగు తెలుగు రాష్ట్రం కంటే అధికంగా ఇస్తానని ఊరు వాడా చెప్పి తీరా అధికారం వచ్చాక గత ప్రభుత్వం ఇచ్చే దాని కంటే 1000 పెంచి చేతులు దులుపుకున్నారు పైగా మీరే డబుల్ పెంచినట్లు బుకాయిస్తు న్నారు.పొరుగు రాష్ట్ర వారు వర్కర్ కు 13,650 కు పెంచారు. మిమ్ములను తెలంగాణ వలె పెంచమని లక్షా ఆరు వేల మంది అంగన్వాడీ లు రోడ్ మీద కు వచ్చారు. ప్రభుత్వం సమ్మె విఫలం చేయడానికి తెల్లవారు జామున మహిళలను పోలీస్ చేత శిబిరాల నుండి బస్ లలో తరలించుట ప్రజాస్వామ్య బద్ధంగా లేదు. నేడు తొలగింపు ఉత్తర్వులు దానితో పాటు నూతన నియామకాలు ఏంత వరకూ సమంజసం?. అంగన్వాడీ లలో చిచ్చు పెట్టడానికి వర్కర్ జాయిన్ కాకుండా హెల్పర్ జాయిన్ అయితే వర్కర్ గా పదోన్నతి ఇస్తామానడం బ్రిటిష్ రూల్ విభజించు పాలించు లాంటిదే. ఇలాంటి ఎత్తుగడలు ఆపి వారితో చర్చించి సమ్మె ముగింపు పలకండి. అంగన్వాడీ లకు అన్ని ప్రజా సంఘాలు మద్దతుగా నిలుస్తాయన్నారు.

# పిచ్చి పాలకుడు అంగన్వాడీలపై ప్రతాపం చూపిస్తున్నాడు


- అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వం
- ఎస్మా గడువు ముగియడంతో అంగన్వాడీల తొలగింపు
- జగన్‌కు మతిభ్రమించిందన్న లోకేశ్
- తాను వదిలిన బాణం తనవైపే వస్తుండడంతో ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నాడని ఎద్దేవా

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : అంగన్వాడీల సమ్మెపై ప్రయోగించిన ఎస్మా చట్టం గడువు ముగియడంతో ఏపీ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. అంగన్వాడీలను తొలగిస్తున్నట్టు ప్రకటించింది. దీనిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఘాటుగా స్పందించారు.

అంగన్వాడీ చెల్లెమ్మలపై పిచ్చిపాలకుడు ప్రతాపం చూపిస్తున్నాడని విమర్శించారు. ఒకవైపు, తాను వదిలిన బాణం తిరిగి తనవైపే దూసుకు రావడం... మరోవైపు, సొంత పార్టీ ఎమ్మెల్యేల తిరుగుబాటుతో జగన్ కు మతిభ్రమించిందని, విచక్షణ కోల్పోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. జగన్ అరాచక పాలనకు అంతిమ ఘడియలు సమీపిస్తున్న వేళ ఫ్రస్ట్రేషన్ తో ఆయన పిచ్చి పీక్ స్టేజికి చేరింది. పిచ్చివాడి చేతిలో రాయి అటు, ఇటు తిరిగి... తమ న్యాయమైన డిమాండ్ల కోసం 42 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్ వాడీల వైపు మళ్లింది. అంగన్వాడీలను ఉద్యోగాల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నియంతృత్వ పోకడలకు అద్దం పడుతోంది.

తాటాకు చప్పుళ్లకు లొంగని అంగన్వాడీలు 'ఛలో విజయవాడ'కు పిలువునివ్వడంతో తాడేపల్లి ప్యాలెస్ లో ప్రకంపనలు చెలరేగుతున్నాయి. ప్రభుత్వం అంగన్వాడీల విషయంలో తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లే మార్గంలో టన్నుల కొద్దీ ఐరన్ ఫెన్సింగులు, వందలాది అదనపు బలగాలను దించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎటువంటి బెదిరింపులకు లొంగకుండా అంగన్వాడీలు ఉక్కు సంకల్పంతో చేస్తున్న ఆందోళనకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణంగా సంఘీభావం తెలియజేస్తోంది. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న అంగన్వాడీల ఆగ్రహ జ్వాలలే అరాచక ప్రభుత్వానికి చితిమంటలు కాబోతున్నాయి. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం మూర్ఖపు చర్యలను విడనాడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలి.



జగన్ ప్రభుత్వం తొలగించే అంగన్వాడీలను, టీడీపీ-జనసేన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎటువంటి సర్వీసు అంతరాయం లేకుండా తిరిగి ఉద్యోగాల్లో నియమిస్తామని హామీ ఇస్తున్నాను అంటూ నారా లోకేశ్ ఓ ప్రకటన చేశారు.

## అంగన్వాడీలపై ప్రభుత్వ దాష్టీకం దారుణం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీ కార్యకర్తలపై వైసిపి ప్రభుత్వ దాష్టీకాన్ని ఖండిస్తున్నట్లు పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను సోమవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో కరెంటు ఆపేసి మరీ విజయవాడ ధర్నా చౌక్ నుంచి అరెస్టులు చేయడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి విజయవాడ వస్తున్న వారిని అడ్డుకోవడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని స్పష్టం చేశారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులను ప్రజలకు చూపించేందుకు వచ్చిన మీడియా ప్రతినిధులను కూడా చాలా సమయం వరకు పోలీసులు అన్యాయంగా నిర్బంధించడం సీఎం జగన్ రెడ్డి ఫాసిస్ట్ ఆలోచనలకు అద్దం పడుతోంది అని ఆయన తెలిపారు.



# దర్శనమిచ్చిన అయోధ్య రామయ్య


## రామనామస్మరణతో మార్మోగిన నగరం

## దేశమంతటా ఆనందోత్సాహం



భారత దేశ చరిత్ర పుటల్లో నిలిచిపోయే రోజు జనవరి 22.. వందల ఏళ్ల నాటి వివాదాలకు తెరపడి అయోధ్య రాముడు ఆలయంలో కొలువుదీరే చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచిన రోజు. ఎంతో మంది హిందువుల కల నెరవేరిన రోజు. ఇప్పటికే అయోధ్యలో సందడి కనిపిస్తోంది. ఉత్సవానికి ముందు జరగాల్సిన వేడుకలతో పాటు . ఈ మొత్తం క్రతువులో అత్యంత కీలకమైంది బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ. . అది పూర్తైన తరవాతే అయోధ్య రాముడు అందరికీ దర్శనమిచ్చాడు. ఇప్పటివరకు రాముడి విగ్రహం ఓ శిల మాత్రమే. ప్రాణ ప్రతిష్ఠ జరిగిన తరవాత అదే ఆరాధ్యమూర్తి అయ్యింది. అందుకే హిందూ ధర్మంలో ప్రాణ ప్రతిష్ఠ క్రతువుకి అంత ప్రాధాన్యత . పేరులోనే ఉంది...ప్రాణ ప్రతిష్ఠ అని. అంటే...అప్పటి వరకూ కేవలం ఓ బొమ్మగా ఉన్నా...ఒక్కసారి గర్భ గుడిలో ప్రతిష్ఠిస్తే అందులో ప్రాణం వచ్చి చేరుతుందన్నది జనం నమ్మకం.













భక్తి పారవశ్యం అంబరాన్ని తాకేలా అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరగింది. వేల మంది ప్రత్యక్ష, కోట్ల మంది పరోక్ష వీక్షణ మధ్య.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. . రాముడి కోసం ఛత్రం, పట్టువస్త్రాలను ప్రధాని తీసుకొచ్చారు. రాముని విగ్రహానికి అభిషేకం కోసం 114 కుండలలో వివిధ తీర్థ స్థలాల నుంచి పవిత్ర జలాలను తీసుకొచ్చారు. రంగమండపంలోకి తొలుత ప్రధాని ప్రవేశించారు. లోపలికి వెళ్లిన తర్వాత వాటిని అక్కడ పండితులకు అందజేశారు. ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా ఈ క్రతువులో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రాణప్రతిష్ఠకు హాజరయ్యారు. సోమవారం మధ్యాహ్నం 12:20 నుంచి ఒంటి గంట మధ్య అభిజిత్ లగ్నంలో ఈ వేడుక జరిగింది. వేదమంత్రాలు, మంగలవాయిద్యాల నడుమ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తి అయింది. ప్రధాని నరేంద్ర మోదీ స్వామి వారికి పట్టువస్త్రాలు, ఛత్రం సమర్పించారు. .అయోధ్యలో జరిగిన రామమందిరం ప్రాణ్ ప్రతిష్ఠా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'దండ్వత్ ప్రాణం' (తలను నేలను తాకి నమస్కరించడం) నిర్వహించారు.

### వెండిగొడుగు మతపరమైన ప్రాముఖ్యత

మత విశ్వాసాల ప్రకారం.. వెండి గొడుగు శక్తికి సూచిక. రాజుకు క్షత్రపతి అనే బిరుదు ఇవ్వడానికి వెండి గొడుగును ఉపయోగిస్తారు. దేవతలకు ఈవెండి గొడుగు వారి సౌరభాన్ని సూచిస్తుంది. హిందూ మతంలో విష్ణువు క్షీర సాగరంలో నిద్రిస్తున్నట్లు చూపబడింది. మిగిలిన పాములు ఆయన తలపై గొడుగు రూపంలో ఉంటాయి. లక్ష్మీదేవి విగ్రహంలో ఏనుగులు తమ తొండం నుంచి నీటిని కురిపిస్తున్నట్లు చూపబడ్డాయి. ఈ గొడుగు హిందూమతంలోని దేవతలు, దేవతల దైవిక శక్తిని సూచిస్తుందట. అందుకే శ్రీరాముని ప్రతి ఆలయంలో అయన విగ్రహంపై గొడుగు స్వామివారి వైభవాన్ని తెలియజేస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

### వైమానిక దళం పూల వర్షం

ప్రాణ ప్రతిష్ఠ జరిగిన వెంటనే భారత వైమానిక దళం(ఐఏఎఫ్) హెలికాప్టర్లు ఆలయంపై పూల వర్షం కురిపించాయి.

### భద్రతా వలయంలో అయోధ్య నగరం

అయోధ్య నగరం భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. సుమారు 13 వేల మంది భద్రతా విధుల్లో నిమగ్నమై ఉన్నారు. ఉత్తరప్రదేశ్ పోలీసులతోపాటు ఏటీఎస్ కమాండోలు, సీఆర్పీఎఫ్ దళాలు, యాంటీ డ్రోన్ జామర్లను ఏర్పాటు చేశారు. యాంటీ బాంబ్ స్క్వాడ్, స్నిపర్లు మోహరించారు. నగరంలో పదివేల సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో ఏఐ ఆధారిత టెక్నాలజీని వినియోగిస్తున్నారు. డ్రోన్లతో నగరంపై ఓ కన్నేసి ఉంచారు. ఇక ధరంపత్, రాంపత్ హనుమాన్ గర్హి ప్రాంతం, అషర్ఫీ భవన్ వీధుల్లో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. సరయూ నది వెంబడి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎస్ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశారు. అయోధ్యకు వెళ్లే అన్ని మార్గాల్లో ప్రత్యేక చెక్పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పంపిస్తున్నారు. అయోధ్యలో పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

### బంగారుపూత కలశం

బంగారుపూత కలశాన్ని చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ అందజేసింది. ఇత్తడి కలశానికి బంగారుపూత పూసి అందాన్ని ఇనుమడింపచేసినట్లు





### ఉపవాస దీక్షను విరమించిన ప్రధాని

అయోధ్యలోని రామమందిర ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పదకొండు రోజుల ఉపవాస దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రతువు దిగ్విజయంగా పూర్తికావడంతో మోదీ ఉపవాస దీక్షను పూర్తిచేశారు. మోదీతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి గోవింద గిరి స్వామీజీ తీర్థం ఇచ్చి ప్రధానితో దీక్షను విరమింపజేశారు. రామమందిరంలో ప్రాణప్రతిష్ఠ పూర్తయిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ విగ్రహం చుట్టూ ప్రదక్షిణ చేసి.. సాష్టాంగ ప్రణామం చేశారు. ప్రాణప్రతిష్ట నేపథ్యంలో రామనామ స్మరణలతో అయోధ్యాపురి పులకించిపోయింది. దీనికి ముందు అక్కడ ఉన్న స్వామీజీలకు నమస్కరించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వారికి కానుకలు అందజేసి సత్కరించారు. మోదీకి వేదపండితులు ఆశీర్వాదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయమంతా కలియదిరిగిన ప్రధాని మోదీ.. నిర్మాణాన్ని పరిశీలించారు. బయటకు వచ్చిన ప్రధాని అక్కడ ఉన్న అతిథులకు అభివాదం చేశారు.



వెల్లడించింది. నానో టెక్ గోల్డెన్ డిపోజిషన్ (ఎన్టీజీడీ) సాంకేతికతతో 72 ఏళ్ల అల్లావుద్దీన్ అనే కళాకారుడు 45 రోజులపాటు శ్రమించిన దీన్ని తయారుచేశారు. 13.5 అడుగుల ఎత్తు ఉండే ఈ కలశం 120 కిలోల బరువు ఉండగా.. 400 గ్రాముల బంగారాన్ని ఉపయోగించారు. రామ్లల్లా మందిరానికి 500 మీటర్ల దూరంలో ఉండే అమావా రామమందిర శిఖరానికి దీనిని అమర్చారు.

### వేలాది మంది ప్రముఖులు

ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సుమారు 7 వేల మందికిపైగా ప్రముఖులు హాజరయ్యారు. వీఐపీలతో నిండిన అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమ ఆహ్వానం అందుకున్న రాజకీయ, వ్యాపార, సినీ, క్రీడా ప్రముఖులు, రాయబారులు, మఠాధిపతులు అయోధ్యకు తరలి వచ్చారు. అమితాబ్ బచ్చన్, చిరంజీవి, రామ్ చరణ్, చంద్రబాబు నాయుడు, రజినీకాంత్,

### ప్రధాని మోదీకి రాజర్షి బిరుదు

రామాలయంలో వేదికపై ఉన్న గోవింద్ దేవ్ గిరి జీ మహరాజ్ మాట్లాడుతూ ఇది ఆలయంలోని ఒక విగ్రహానికి జరిగిన ప్రతిష్ఠ కాదని అభిప్రాయ పడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ కృషితో రామ్లల్లాను ప్రతిష్ఠ భాగ్యం దక్కిందన్నారు. రామ్ లల్లా ప్రతిష్ఠ కోసం ప్రధాని మోడీ కఠిన నియమాలను పాటించారని ఆయన అన్నారు. ప్రధాని మోదీకి రాజర్షి బిరుదు ఇచ్చారు.

### విగ్రహానికి అడుగడుగునా జీవకళ

అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడి దర్శనంతో యావత్ భాంతావని పులకించింది. విగ్రహానికి అడుగడుగునా జీవకళ ఉట్టిపడుతోంది. బాలరాముడి దివ్యమనోహర రూపం చూపుతిప్పుకోని విధంగా ఉంది. చిరుదరహాసం, ప్రసన్నవదనం, పసిడి కిరీటం, స్వర్ణాభరణాలతో రాముడు దర్శనమిచ్చారు. ఎడమ చేతిలో బాణం, కుడిచేతిలో విల్లుంబు ధరించి ముగ్ధమనోహరం రూపుడిగా కటాక్షిస్తున్నారు. పూజ అనంతరం అయోధ్య రాముడికి ప్రధాని దీప హారతి ఇచ్చారు.ఈ ముహూర్తం కేవలం 84 సెకండ్లు మాత్రమే. మధ్యాహ్నం 12.29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల వరకు ఉండే ఈ దివ్య ముహూర్తంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ క్రతువును చేపట్టారు. ఆ ముహూర్తంలోనే రామ్ లల్లా విగ్రహ కళ్లకు ఉన్న కంతల్ని తీసేసి బంగారంతో ప్రత్యేకంగా చేసిన చిన్న కడ్డీతో శ్రీరాముడికి కాటుక దిద్దారు. 108 దీపాలతో మహా హారతి ఇచ్చారు. ఈ మహా హారతితో ప్రాణ ప్రతిష్ట క్రతువు ముగిసింది. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో 150 మంది సాధువులు, మత గురువులు, 50 మంది ఆదివాసీ తెగలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కరసేవకుల కుటుంబ సభ్యులు సహా ఆహ్వానం అందుకున్న 7 వేల మంది అతిథులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.



మాధురీ దీక్షిత్, కత్రినా కైఫ్, కంగనా రనౌత్, అనిల్ అంబానీ, సునీల్ మిట్టల్, అనిల్ కుంబ్లే లాంటి అనేక మంది వీఐపీలు ఈ జాబితాలో ఉన్నారు. వీఐపీల రాకతో అయోధ్యలో కొత్తగా నిర్మించిన మహర్షి వాల్మీకి విమానాశ్రయం సందడిగా మారింది. ఇది ప్రజల చిరకాల స్వప్నం. 500 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు ఇది సాకారం కాబోతోంది. చాలా సంతోషంగా ఉంది అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు.

### తెలుగు రాష్ట్రాల నుంచి కానుకలు

అయోధ్యకు తెలుగు రాష్ట్రాల నుంచి కానుకలుగా లక్ష లడ్డూలు పంపిన టీటీడీ, సిరిసిల్ల నుంచి సీతమ్మకు బంగారు చీర, హైదరాబాద్ నుంచి 1,265 కిలోల లడ్డూ, ముత్యాల హారం పంపారు.

### ఏటా 5 కోట్ల మంది

అయోధ్య రామమందిరం ప్రాణప్రతిష్ఠ తర్వాత భారత పర్యాటక రంగానికి మరింత ఊపు వస్తుందని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తెలిపింది. ఈ క్రమంలో అయోధ్యకు సంవత్సరానికి 5 కోట్ల మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. రామ మందిర ప్రారంభోత్సవం భారత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునిస్తుందని చెప్పింది. దీంతోపాటు భారతదేశం ఒక కొత్త పర్యాటక హాట్స్పాట్ను పొందినట్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం భారతదేశంలో పర్యాటక రంగం వాటా జిడిపిలో 6.8 శాతంగా ఉంది. ఇప్పుడు అది ఆర్థిక ఏడాది 2033 నాటికి 8 శాతానికి చేరుతుందని జెఫరీస్ అంచనా వేసింది. మహమ్మారికి ముందు, పర్యాటక రంగం 2019 ఆర్థిక సంవత్సరంలో జిడిపికి 194 బిలియన్ డాలర్లను అందించింది. మరికొన్ని నెలల్లో అది 443 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని జెఫరీస్ చెప్పింది. అయోధ్యలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా టూరిజంలో పెరుగుదల ఉంటుందని స్పష్టం చేసింది. ఈ క్రమంలో హోటళ్లు, విమానయాన సంస్థలు, ఆతిథ్యం, ఎఫ్ఎంసిజి, ప్రయాణ ఉపకరణాలు, సిమెంట్ మొదలైన అనేక రంగాల ప్రయోజనం ద్వారా ప్రతి ఏటా 85 వేల కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

- పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో కృతకృత్యులు అయ్యారని ప్రశంస
- ఎయిర్‌పోర్ట్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చిన శ్రేణులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం లభించింది. ప్రభుత్వ ప్రోటోకాల్ సలహా దారు హర్కర వేణుగోపాల్ రావు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో పాల్గొని రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకు రావడానికి కృుషి చేసి విజయవంతం గా తన పర్యటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హర్కర వేణుగోపాల్ అభినందించారు. లండన్, దుబాయ్ దేశాల పర్యటన లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి విజయవంతంగా రాష్ట్రానికి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## అయోధ్యలో అపూర్వ ఘట్టం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ అపూర్వ ఘట్టాన్ని తన సన్నిహితులతో కలిసి టీవీలో వీక్షించారు. ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో తన సన్నిహితులు పూల రవీందర్ (మాజీ ఎమ్మెల్సీ), సర్దార్ పుట్టం పురుషోత్తం రావు,ముద్దు వినోద్,ఆది విష్ణుమూర్తి,ఆకుల రజిత్,శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపల్లి శేషగిరిరావు,సోమనారాయణ, ఆవుల రామారావు తదితరులతో కలిసి టీవీలో ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని వీక్షించారు.

# పెట్టుబడులపై స్పీడ్ పెంచిన సీఎం

- హై కమాండ్ ప్రశంస
- ఢిల్లీ పెద్దల ప్రోత్సాహంతో ద్విగుణీకృత ఉత్సాహంలో రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి కాగానే పరిపాలన పరంగా వడివడిగా సముచితమైన నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభినందించింది. దావోస్ పర్యటన ద్వారా ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద మంచి మార్కులే కొట్టేశారు. ఈ మేరకు దావోస్ లండన్ దుబాయిలలో విజయవంతంగా పర్యటించి హైదరాబాదుకు తిరిగి వచ్చిన రేవంత్ రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం అభినందించారని పార్టీ వర్గాల కథనం. తెలంగాణ కీర్తిని దిశా దశ దిశలో వ్యాప్తి చెందేలా కృుషి చేస్తున్న రేవంత్ రెడ్డిని ఖర్గేతోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ , రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, మంత్రులు పెద్ద ఎత్తున అభినందించడం జరిగింది. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తరఫున మల్లికార్జున ఖర్గే ఈ మేరకు సమాచారాన్ని తెలియజేశారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఇదే ఒరవడిని కొనసాగిస్తే తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి ఎదురేలేదని అభిప్రాయంతో తాజా పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ఉంది హై కమాండ్ ఉంది.

మరోవైపు మే నెలలో స్విట్జర్లాండ్ లో జరగనున్న ప్రపంచ తెలుగు పెట్టుబడుల సదస్సు పై కూడా ముఖ్యమంత్రి దృుష్టి సారించారు .అక్కడ కూడా మరోసారి సత్తాను చాటాలని నిర్ణయించుకున్నారు.తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడంలో దావోస్ వేదికను సద్వినియోగం చేసుకున్న నేపథ్యంలో సోమవారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి కి అభినందనలు వెలువత్తాయి .పలువురు నేతలు, మంత్రులు కూడా స్వయంగా వచ్చి సీఎంను అభినందించారు.

## స్పీకర్‌కు అస్వస్థత

### పరామర్శించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ లు సోమవారం స్పీకర్ నివాసానికి వచ్చి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందిన తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హైదర్ గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసానికి రావడం జరిగింది.

## చరిత్ర లిఖితం అయోధ్య చరితం

### అందరి గుండెల్లో కొలువైన రాముడు

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : అయోధ్యలో సోమవారం రోజు అద్భుతమైన ఆవిష్కరణ జరిగిందని, ఇది ఒక భవ్యమైన, దివ్యమైన రోజు అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ పేర్కొన్నారు. శ్రీ రాముల వారి జన్మ స్థలం అయోధ్యలో బాలరాముడి విగ్రహాన్ని లాంఛనంగా ప్రతిష్ఠిస్తున్న రోజు చారిత్రాత్మకమైనదని అన్నారు. యావత్ భారత ప్రజలు ఉత్కంఠతో వీక్షిచిన రోజు అని ఆయన పేర్కొన్నారు.అంతా రామమయమై, పవిత్ర హృుదయాలతో శ్రీ రామనామము జపిస్తున్న రోజు అని నిరంజన్ వ్యాఖ్యానించారు.ఎవరు ఏమి చేస్తున్నారు , ఎలా చేస్తున్నారు, ఏ ఉద్దేశ్యంతో చేస్తున్నారో చూడకుండా, మనస్సులో శ్రీ రాముడినే దర్శిస్తూ, ధ్యానిస్తున్న రోజు కూడా అని నిరంజన్ అభివర్ణించారు. అందరి హృుదయాల్లో ఉన్న వాడని, నా కేమి ప్రాణ ప్రతిష్టయని కాబోలు మూడు రోజుల ముందే తన రూపాన్ని యావత్ ప్రపంచానికి దర్శింప చేశాడన్నారు. నేను ఒకరి చేతిలో ఉండే వాడిని కాదు. అందరూ నా చేతిలో ఉన్న వారే అనేదానికి ఇదొక నిదర్శనం. ఇది యాదృుచ్ఛికము కాదు. ఆయన సంకల్పం అని తెలియజేశారు.

# పొరపాట్లను దిద్దుకుంటాం

## పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యం

- శ్రేణులనుంచి మంచి సూచనలు వచ్చాయి
- 16 సమావేశాలు,112 గంటలపాటు చర్చ
- మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : పార్లమెంట్ నియోజకవర్గాల సమీక్షల నేపథ్యంలో మొత్తం 16 సమావేశాల్లో దాదాపు 112 గంటల పాటు చర్చ జరిగిందని మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు తెలియజేశారు.కార్యకర్తలు మంచి సూచనలు చేశారని, పార్టీ కి ద్రోహం చేసిన వారిపై చర్యల కోసం డిమాండ్లు వచ్చాయన్నారు. సోమవారం చివరి సమావేశమైన నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పై సమీక్ష నేపథ్యంలో ఆయన మాట్లాడారు.సంస్థాగత బలోపేతం పై సూచనలు వచ్చాయనీ, గతం లో చేసిన పొరపాట్లు మళ్ళీ చేయకుండా ముందుకు సాగుదామని , కష్టపడ్డ వారికే పార్టీ లో గుర్తింపు ఇస్తామన్నారు. ఉద్యమ కారులకు పార్టీ లో సముచిత స్థానం ఇస్తామని త్వరలోనే కమిటీలు వేసుకుని అసెంబ్లీ నియోజక వర్గాలలో సమావేశాలు నిర్వహిస్తా అని హరీష్ రావు చెప్పారు.కాంగ్రెస్ ఎన్నికల్లో గోబెల్స్ ను మించి దుష్ప్రచారం చేశారు.ప్రచారం లో అబద్ధం ,పాలనలో అసహనం ,ఇదే కాంగ్రెస్ తీరు.కాంగ్రెస్ ఎండ్రి కాయల పార్టీ .ఒకరి కాలు ఇంకొకరు పట్టి లాగుతుంటారు.ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం. కర్ణాటక లో కాంగ్రెస్ తీరు ప్రజలకు అర్థమైంది .ఇక్కడ కూడా అర్థమవుతుంది . కేసీఆర్ మాటిస్తే తప్పు లేదు .కాంగ్రెస్ ది ఇచ్చే గుణం కాదు .ఎగ వేసే గుణం.6 గ్యారంటీ ల్లోని 13 హామీలను కాంగ్రెస్ మరో ఇరవై రోజుల్లో నెరవేర్చాలి.20 రోజుల్లో నెరవేర్చకపోతే పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చేస్తుంది. కోమటి రెడ్డి బీ ఆర్ ఎస్ ను ముక్కలు చేస్తామనడం కాదు.కృష్ణ రివర్ బోర్డు లో చేరేందుకు రెండు నెలల్లోనే ఈ ప్రభుత్వం సంతకం పెట్టింది. కోమటి రెడ్డి సంతకం పెట్టిన సీఎం ను నిలదీయాలి.నల్లగొండ కు సాగు తాగు నీళ్ల కటకట గురించి కోమటి రెడ్డి మాట్లాడాలి.రైతు బంధు గురించి మాట్లాడితే ఓ మహిళా మంత్రి అసహనం గా మాట్లాడుతున్నారు. కేసీఆర్ హయం లో ఎస్ ఆర్ ఎస్ పి చివరి ఆయకట్టు దాకా నీళ్లిచ్చాము. ఇపుడు కాళేశ్వరం నీళ్లు వాడుకునే అవకాశం ఉన్నా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు.కాంగ్రెస్ మెడలు వంచాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ గెలవాలి. కాంగ్రెస్ బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ఎండగడుదాం.పార్టీ నేతలు అభిప్రాయ భేదాలు ఉంటె పక్కన పెట్టి టీం లా పని చేయాలి. ఎవరి పొరపాట్లు ఉన్నా సవరించుకోవాల్సిందే .తల్లి లాంటి పార్టీ ని కాపాడుకుందాంఅంటూ హరీష్ రావు పిలుపునిచ్చారు.

# ముంచుకొస్తున్న కోడ్ ముప్పు

## గ్యారెంటీలపై సర్కారుపై పెరిగిన ఒత్తిడి

- పథకాల సత్వర అమలుపై ప్రభుత్వ తర్జనభర్జన
- స్కీముల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సంకల్పం
- వంద రోజుల్లో ఆరు పథకాల అమలుపై అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు
- కోడ్ వచ్చే లోపు పథకాల అమలు అసాధ్యమని పేర్కొంటున్న ప్రధాన ప్రతిపక్షం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మార్చి 17వ తేదీ నాటికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజుల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోబోతోంది. ఈ నేపథ్యంలో మొత్తం ఆరు గ్యారెంటీలను మూడున్నర నెలల కాలంలోవు అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. వందరోజుల కన్నా ముందే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కోడ్ అమలులోకి రానున్నది. ఫలితంగానే మొత్తం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దిష్టమైన కార్యక్రమంగా పెట్టుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిపాలన పరంగా దీనికి సంబంధించి అనేక అడ్డంకులు సైతం లేకపోలేదు. వాటిని అధిగమించి ఆరు గ్యారెంటీలను పూర్తి చేసి పార్లమెంట్ ఎన్నికల్లోకి వెళ్లాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీలో కనిపిస్తున్నది. ఒకవైపు నిధుల కొరత, మరోవైపు ఇచ్చిన హామీలు భారీ బడ్జెట్ తో కూడుకున్నవి కావడంతో అతి స్వల్ప కాలంలో వాటిని అమలు చేయడం ప్రభుత్వానికి ఒక ఛాలెంజ్ గా మారింది. మరోవైపు ఎన్నికల కోడ్ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షమైన బి.ఆర్.ఎస్ పార్టీ సర్కారు హామీలపై నిలదీయడం ప్రారంభించింది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఎంతో దూరం లేకపోవడంతో ముఖ్యమంత్రి తక్షణ కార్యాచరణ అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఆ దిశగా శీఘ్రగతిన కసరత్తు చేయాల్సిందిగా అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. పథకాలను సకాలంలో పూర్తి చేసేందుకు మరోవైపు దృుఢ సంకల్పాన్ని ప్రభుత్వం ప్రదర్శిస్తున్నప్పటికీ, అంతే వేగంగా విపక్షాలు నెగెటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టడం పాలక పక్షాన్ని కలవరపరుస్తున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా యుద్ధ ప్రాతిపదికన కొన్ని గ్యారెంటీలు అమలులోకి రాకపోవడంతో ప్రభుత్వం పై భారం పెరిగింది .వాస్తవానికి తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్ రూ 4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరిలో కొత్త పింఛన్ డబ్బులు ఇస్తారని లబ్ది దారులు ఆశించారు. కానీ, ప్రభుత్వం నుంచి వస్తున్న సమాచారం మేరకు ఈ నెల కూడా పాత ఫించన్లే అందనున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని చెప్పినా ఇందుకు సంబంధించి సర్కార్ నుంచి ఎటువంటి స్పష్టత రాకపోవడంతో అధికారులు ఈ నెల కూడా పాత పద్ధతిలోనే పింఛన్లు చెల్లించేందుకు సిద్ధమవుతున్నారు.

దీంతో విమర్శలు తప్పడం లేదు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ మొత్తం రూ 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం సాధారణ పింఛను రూ.2,016, దివ్యాంగులకు రూ.3,016 ఇస్తున్నారు. అయితే కాంగ్రెస్ చేసిన హామీల్లో సాధారణ పింఛను రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో, జనవరి లో ఇవ్వటం సాధ్యపడలేదు. ఫిబ్రవరిలో పెరిగిన పెన్షన్ అందుతుందని లబ్దిదారులు ఆశించారు. కానీ, పాత తరహాలోనే పింఛన్లను ఇస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లోకి పింఛన్ల సొమ్ము జమ అయ్యేలా సన్నాహాలు చేస్తున్నారు.అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లోగా అమలు చేస్తామని తాము హామీ ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కానీ, పెన్షన్ విషయంలో పలువురు నేతలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పిన అంశాన్ని లబ్దిదారులు గుర్తు చేస్తున్నారు. మార్చి 15వ తేదీకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి కానుంది. పథకాల అమల్లో భాగంగా ఇప్పటికే ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం పథకాలు అన్నీ ఒకేసారి అమల్లోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ఇప్పటికే 44 లక్షల మంది పింఛనుదారులు ఉండగా.. కొత్త పింఛన్ల కోసం తాజాగా 24.84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో ఎన్నింటికి ఆమోదం లభిస్తుందోననే ఆందోళన నెలకొంది.ఇక, విద్యుత్ బిల్లుల చెల్లింపు పైనా రాష్ట్ర ప్రభుత్వపరంగా సందిగ్ధత కొనసాగుతోంది. దీనికి సంబంధించి కూడా ఇప్పటికే విమర్శలు ఎదురవుతున్నాయి. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. అయితే, తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ జనవరి కరెంట్ బిల్లులు చెల్లించవద్దని పిలుపునిచ్చారు.

ఎన్నికల వేళ కాంగ్రెస్ నేతలు విద్యుత్ బిల్లులు తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చెల్లించవద్దంటూ చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో, ఇప్పుడు ఈ నెల బిల్లులు చెల్లింపు పైన వినియోగదారుల్లో సందిగ్ధత కొనసాగుతోంది. ప్రభుత్వం బిల్లుల చెల్లింపు పైన ప్రకటన చేయాలని కోరుతున్నారు. విద్యుత్ అధికారులు మాత్రం ఉచిత విద్యుత్ పైన తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు లేవని, బిల్లులు చెల్లించాల్సిందేనని చెబుతున్నారు.మార్చి 17 వ తేదీతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద రోజులు నిండుతాయని,అప్పటికి పార్లమెంటు ఎన్నికల కోడ్ వస్తుందని కోడ్ వచ్చిందని కాంగ్రెస్ హామీల అమలును వాయిదా వేసే అవకాశం ఉంది అని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి.కోడ్ వచ్చే లోపే కాంగ్రెస్ గ్యారంటీలు అమలు కావాలి అని మంత్రి టి .హరీష్ రావు డిమాండ్ చేశారు.

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షులుగా డాక్టర్ శిల్పారెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్య క్షురాలిగా డాక్టర్ శిల్పా రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యాల యంలో డాక్టర్ శిల్పా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి మనోహర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్మ, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు. బిజెపి రాష్ట్ర మహిళా మూర్ఛ అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ తాను మహిళా మూర్తి అధ్యక్షురాలిగా సీనియర్ల సలహాలతో రాష్ట్రంలో జరుగు తున్న మహిళా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. తనకు రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి లకు కృుతజ్ఞతలు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ ప్రకాష్ రెడ్డి పార్టీ నాయకులు అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ట అయిన సందర్భంగా టపాసులు కాల్చి సంబరాలు జరువుకున్నారు.

# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృుద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృుందం కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మరింత అభివృుద్ధి చెందేందుకు పలు సూచనలు, ప్రతిపాదనలను ఈ బృుందం ఉప ముఖ్యమంత్రికి అందచేసింది. రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయ మార్గాలు తెచ్చే వెల్త్ క్రియేటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టమని, వారు ఎదుర్కుంటున్న సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. థేమ్స్ నది మాదిరిగా మూసీ నాదీ పరివాహక ప్రాంతాన్ని అభివృుద్ధి చేయాలని సంకల్పించామని, దీనితో పాటు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల హైదరాబాద్ నగరం మరింత అభివృుద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మూసీ నది శుద్ధితో సుందరీకరణ జరిగి, పర్యాటకం అభివృుద్ధి చెందుతుందని, మరిన్ని ఫుడ్ కోర్టులు,ఎంటర్టైన్ మెంట్ ఈవెంట్లు జరిగే అవకాశం ఉందని తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్ ప్రధాన శక్తి గా మారుతుందని తెలిపారు.

హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చడానికి శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్,ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని వివరించారు.ధరణి పై తగు సూచనలు, సలహాలను అందచేస్తే తాను పరిశీలించడంతో పాటు ధరణి పై ఏర్పాటు చేసిన కమిటీ కి అందిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. డబ్బులు కట్టి గత రెండు మూడేళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరకాస్తులను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. కాగా, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృుద్ధికి పలు సూచనలను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృుందం ఉప ముఖ్యమంత్రికి అందచేసింది. భవన నిర్మాణ రంగ అభివృుద్ధికి 'రేరా' ఏర్పాటయినందున , భవన నిర్మాణ అనుమతులకు ప్రస్తుతం ఉన్న 10 శాతం మార్టగేజ్ విధానాన్ని ఎత్తి వేయాలని, రాష్ట్రంలో అధికంగా ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని ,జీ.ఓ. 50 ను ఎత్తివేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న లక్షలాది ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,తద్వారా పెద్ద ఎత్తున నిర్మాణాలు ప్రారంభమై ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. టీ.ఎస్.బీ-పాస్ క్రింద వివిధ ప్రాజెక్టులపై సమర్పించిన ధరకాస్తులు రంగారెడ్డి జిల్లాలో గత రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని,దీనివల్ల ఎన్నో ప్రాజెక్టులు నిలిచి పోయాయన్నారు.

రాష్ట్రంలో గత ఆరు నెలలనుండి ఎన్విరాన్ మెంట్ కమిటీ లేదని, వెంటనే ఆ కమిటీని వేయాలని కోరారు. భవన నిర్మాణాలకు తీసుకుంటున్న తాత్కాలిక విధ్యుత్ కనెక్షన్లకు యూనిట్ కు రూ.9 నుండి 14 రూపాయలకు పెంచారని దీనిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన వారిలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధులు మేకా విజయ సాయి,కె. శ్రీధర్ రెడ్డి, కాళీ ప్రసాద్, దశరథ్ రెడ్డి, చలపతి రావు, భూపాల్ రెడ్డి, మారోజు శ్రీధర్ రావు, అశోక్, రామి రెడ్డి వెంకట్ రెడ్డి, కె.కె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యూహం సినిమా

# సెన్సార్ సర్టిఫికెట్ రద్దు

### తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వ్యూహం సినిమాపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఇప్పటికే ఆ సినిమాకు ఇచ్చిన సెన్సార్ సర్టిఫికెట్ రద్దు చేసింది. సినిమాను మరోసారి రివ్యూ చేయాలని సెన్సార్ బోర్డును ఆదేశించింది. మూడు వారాల్లోగా రివ్యూ కమిటీ నివేదికను హైకోర్టుకు సబ్మిట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యూహం సినిమాకు సీబీఎఫ్‌సీ జారీ చేసిన సర్టిఫికెట్‌ను నిలిపివేస్తూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తరఫు న్యాయవాది హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఏపీలో ఎన్నికలపై ప్రభావం ఉంటుందనుకుంటే తెలంగాణలోనైనా విడుదలకు అనుమతి ఇవ్వాలని కోరారు.

దీనిపై తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యూహం సినిమా తెరకెక్కించారని ఆరోపిస్తూ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు సీబీఎఫ్‌సీ ధ్రువీకరణ పత్రం జారీ చేయడాన్ని సవాల్ చేశారు. ఒకవేళ ఏపీలో ఎన్నికలపై ప్రభావం ఉంటుందని అనుకుంటే, తెలంగాణలో నైనా విడుదలకు అనుమతి ఇవ్వాలని నిర్మాత తరఫు లాయర్ కోరారు. దీనిపై నారా లోకేశ్ తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు.

# సూర్య సినిమా

అయోధ్యలో కన్నుల విందుగా రామమందిర ప్రారంభోత్సవం జరుగుతోంది. అయోధ్య రామాలయానికి చేరుకున్న ఇప్పటికే భారీగా భక్తులు, సినీ సెలబ్రెటీలు చేరుకుంటున్నారు. రామ్లల్లా ప్రాణప్రతిష్ఠ మహోత్సవం మరికొద్ది సేపట్లో జరగనుంది. ఈ అద్భుత ఘటాన్ని తిలకించేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న భక్తులు ఎదురుచూస్తున్నారు.అయోధ్య రామమందిరంలో ప్రధాని నరేంద్ర మోదీ మొదట ప్రత్యేక పూజలు చేశారు. బాలరాముని ప్రాణప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనడం.. తన అదృష్టమన్నారు. ప్రాణప్రతిష్ఠలో ప్రధాన యజమానిగా మోదీ పూజలు చేశారు. గర్భగుడిలో మోదీతోపాటు.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, సీఎం యోగి ఆదిత్యానాథ్ పలువురు ప్రత్యేక పూజలు చేశారు.

# అయోధ్యలో వెండితెర వెలుగులు

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున సెలబ్రిటీలు హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి...పవర్ స్టార్ పవన్ కళ్యాణ్..మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. సురేఖలు ప్రత్యేక విమానంలో ఆయోధ్యకి చేరుకున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబుకి ఆహ్వానం అందిన అనివార్య కారణాతో వెళ్లలేకపోతున్నట్లు తెలిపారు. ఇక బాలీవుడ్ నుంచి కూడా పెద్ద ఎత్తున సెలబ్రిటీలు హాజరవుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ చాలా మంది సెలబ్రిటీలకు రామమందిరం ట్రస్ట్ తరువున ప్రత్యేక ఆహ్వాన పత్రికలు అందాయి. వారిలో ప్రాణ ప్రతిష్టకు హాజరైన సెలబ్రిటీలు ఎవరెవరు? అంటే సీనియర్ నటులు జాకీ ష్రాఫ్.. మాధురీ దీక్షిత్ నానే.. విక్కీ కౌశల్.. కత్రినా కైఫ్.. ఆయుష్మాన్ ఖురానా.. రణబీర్ కపూర్.. అలియా భట్ దర్శక నిర్మాతలు రాజ్కుమార్ హిరానీ.. మహావీర్ జైన్ .. రోహిత్ శెట్టి రామ మందిర్ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనేందుకు అయోధ్యకు వెళ్లారు. చరణ్ వీరంతా ప్రత్యేక విమానంలో అక్కడికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఎయిర్ పోర్టులో వీరంతా కలిసి దిగిన ఓ



గ్రూప్ ఫోటో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతుంది. దైవ కార్యక్రమం కోసం అందరూ ఎంతో ప్రత్యేకంగా ముస్తాబయ్యారు. చాలా మంది మెడలో సాలువా కామన్‌గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఇంకా చాలా మంది ప్రముఖులు.. రాజకీయ.. పారి శ్రామిక వేత్తలు పాల్గొన్నారు. భారీ ఎత్తున ప్రజలు హాజరవుతున్నారు. ఇలా అందరి సమక్షంలో ఎంతో వైభవంగా ప్రారంభోత్సవం జరుగుతుంది. అంతకు ముందు రామమందిరాన్ని స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ శుభ్రం చేస్తూ కనిపించిన వీడియో ఎంత వైరల్ అయిందో తెలిసిందే. అటుపై మోదీ వేలోనే బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కూడా శుభ్రం చేస్తూ కనిపించింది. ఆ వీడియో కూడా నెట్టింట అంతే వైరల్ అయింది.

అయోధ్యలో కన్నుల విందుగా రామమందిర ప్రారంభోత్సవం జరుగుతోంది. అయోధ్య రామాలయానికి చేరుకున్న ఇప్పటికే భారీగా భక్తులు, సినీ సెలబ్రెటీలు చేరుకుంటున్నారు. రామ్లల్లా ప్రాణప్రతిష్ఠ మహోత్సవం ఎంతో కన్నుల విందుగా జరిగింది. ఈ అద్భుత ఘటాన్ని తిలకించేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న భక్తులు ఎదురుచూస్తున్నారు.

ఇక అయోధ్యకు సినీ సెలబ్రెటీలు క్యూ కడుతున్నారు. చాలా మంది సినీ తరాలకు ఆహ్వానం అందింది. అయోధ్యకు రజనీకాంత్, మాధురి దీక్షిత్, రణభీర్ కపూర్, కత్రినా కైఫ్, ఆయుష్మాన్ ఖురానా, అలియా భట్, ఫిల్మ్ మేకర్ రాజ్‌కుమర్ హిరానీ, రోహిత్ శెట్టి చేరుకున్నారు.

మెగాస్టార్ చిరంజీవి సతీసమేతంగా అయోధ్యకు చేరుకున్నారు. చిరంజీవి, సురేఖ , రామ్ చరణ్ ప్రత్యేక విమానంలో అయోధ్యకు చేరుకున్నారు. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా అయోధ్యకు చేరుకున్నారు. అయోధ్య రామాలయానికి ప్రముఖ క్రికెటర్ అనిల్ కుంబ్లే కూడా చేరుకున్నారు. అలాగే అమితాబ్







బచ్చన్, అభిషేక్ బచ్చన్ కూడా రామాలయ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. మరికొంత మంది సోషల్ మీడియా వేదికగా శ్రీ బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ గురించి పోస్ట్ లు షేర్ చేస్తున్నారు.

ప్రాణప్రతిష్ఠ వేడుకకు మొత్తం 7వేల మంది ప్రముఖు లను అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్టు ఆహ్వానాలు అందించింది. దీంతో సెలబ్రెటీలు రామజన్మభూమికి క్యూ కడుతున్నారు.

బాలీవుడ్ నటులు కంగనారనౌత్, అనుపమ్‌ఖేర్, సూపర్‌స్టార్ రజనీకాంత్, ధనుష్ ఆదివారమే అయోధ్యకు చేరుకున్నారు. సోమవారం తెల్లవారుజామున అయోధ్యలోని హనుమాన్ గర్హీ ఆలయంలో అనుపమ్‌ఖేర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం జై శ్రీరామ్ నామస్మరణతో మారుమ్రో గింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రామ మందిరానికి వెళ్లేకంగే ముందు హనుమంతున్ని దర్శించు కోవడం ముఖ్యమని చెప్పారు. ప్రస్తుతం అయోధ్య మొత్తం భక్తిపారవశ్యంలో మునిపోయింద న్నారు. ప్రతిచోట జై శ్రీరామ్ నినాదమే వినిపిస్తున్నదని తెలిపారు. దీపావళి మరోసారి వచ్చిందని, ఇదే అసలైన దీపావళి అన్నారు.



భవ్యరామమందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ట కోసం అయోధ్య నగరం అందంగా ముస్తాబైంది.అయోధ్య గర్భగజీడిలో రామ్‌లల్లా కొలువుదీరబోతున్నాడు. 500 ఏళ్ల నాటి హిందువుల కల నెలవేరింది. ఈ వేడుకను ప్రత్యేకంగా వీక్షించేందుకు రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు సెలబ్రెటీలు ఆయోధ్యకు చేరుకున్నారు. చాలా మంది క్రికెట్ దిగ్గజాలతో పాటు ప్రస్తుతం తరం క్రికెటర్లకు సైతం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆ్వనాలను పంపించింది. రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా



దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్ స్పందించారు. భారత్‌కు తన శుభాకాంక్షలను తెలియజేశారు. జైశ్రీరామ్ అని ఇన్‌స్టాగ్రామ్‌లో కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు. కేశవ్ మహారాజ్ భారత్ సంతతికి చెందినవాడన్న విషయం తెలిసిందే. అంతేకాకుండా రామభక్తుడు కూడా. ఇటీవల కాలంలో అతడి బ్యాటింగ్‌కు వచ్చిన ప్రతీసారి రామ్ సియా రామ్ అంటూ సాగే పాటను ప్లే చేస్తున్నారు.

## టాలీవుడ్‌లో శ్రీరాముడి మార్క్...



అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున సినీ నటులు..దర్శకులు..నిర్మాతలు అన్ని పరిశ్రమల నుంచి హాజరవుతోన్న సంగతి తెలిసిందే. ఇక టాలీవుడ్ నుంచి చిరంజీవి.. పవన్ కళ్యాణ్...రామ్ చరణ్.. సురేఖ తో పాటు పలువురు సెలబ్రిటీలు హాజరయ్యారు. మరికొంత మందికి ఆహ్వానాలు అందిన వ్యక్తిగత కారణాలతో వెళ్లలేకపోతున్నారు. ఈ సందర్భంగా టాలీవుడ్ లో శ్రీరాముడు కథని ఆధారంగా ఇప్పటివరకూ తెరకెక్కించిన చిత్రాల గురించి చూస్తే.. చాలా ఇంట్రెస్టింగ్ విష యాలే ఉన్నాయని తెలుస్తోంది. 1963లో స్వర్గీయ ఎన్టీఆర్ నటించిన 'లవకుశ' రిలీజ్ అయింది. ఈ సినిమా అప్పట్లోనే సంచలన విజయాన్ని నమోదుచేసింది. అప్పట్లోనే కోటి రూపాయలకు పైగా వసూళ్లని సాధించింది. సి.పుల్లయ్య.. ఆయన కుమా రుడు సి.ఎస్.రావు దర్శకులుగా తెరకెక్కిం చిన చిత్రమిది. లలితా శివజ్యోతి పిక్చర్స్ పతాకంపై శంకరరెడ్డి నిర్మించారు. ఎన్.టి.రామారావు.. అంజలీదేవి.. మాస్టర్ నాగరాజు..మాస్టర్ సుబ్రహ్మణ్యం ..కాంతారావు.. చిత్తూరు నాగయ్య లాంటి లెజెండ్స్ నటించిన చిత్రమిది. 'లవకుశ' ని ఉత్తర రామాయణం ఆధారంగా తెరకెక్కించారు. సీతారాములు పట్టాభిషిక్తులు అయ్యాకా చాకలి తిప్పడు నింద వేశాడని రాజారాముడు గర్భవతియైన సీతాదేవిని అడవుల్లో వదలివేయడంతో ప్రారంభయ్యే ఈ కథలో లవకుశుల జననం.. వారు రామాయణ గానం చేయడం.. రామ అశ్వమేథయాగం.. అశ్వాన్ని లవకుశులు బంధించి ఏకంగా రామునితోనే యుద్ధం చేయడం వంటి సన్నివే శాలు ఉంటాయి. ఆ తర్వాత 1972లో రఘు రాముడిగా శోభన్ నటించిన 'సంపూర్ణ రామాయ ణం 'మరో సంచలనం సృష్టించిన చిత్రంగా చరిత్రలో నిలిచిపోయింది. బాపు కమనీయ దృశ్య కావ్యాల్లో ఇదొకటి. ఇక 2011 లో నటసింహ బాలకృష్ణ 'శ్రీరామరాజ్యం' కొత్త తరానికి రామాయణం గొప్పతనం వివరించే ప్రయత్నం చేసారు. బాపు-రమణల నుంచి రిలీజ్ అయిన మరో గొప్ప చిత్రమిది. అలాగే 1996లో 'బాల రామాయణం' రిలీజ్ అయింది.టుడు బాలలతో గుణశేఖర్ చేసిన గొప్ప సాహసమిది. ఈ సినిమా లో జూనియర్ ఎన్టీఆర్ రాముడి పాత్ర పోషించి తాతకు తగ్గ మనవడు అనిపించాడు. ఈ సినిమా అప్పట్లో ఎన్నో అవార్డులు.. రివార్డులు సొంతం చేసు కుంది. ఇక 2006లో నాగార్జున-రాఘవేంద్రరావు కాంబినేషన్‌లో రిలీజ్ అయిన 'శ్రీరామదాసు' ఎంత గొప్ప విజయం సాధించిందో చెప్పాల్సిన పనిలేదు. రామభక్తి నేపథ్యంలో తెరకెక్కిన సినిమా గొప్ప కళాఖండంగా నిలిచింది. ఇక గతేడాది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఆదిపురుష్' తో రాముడిగా మెప్పించే ప్రయత్నం తెలిసిందే.



## అనాథ పిల్లల కోసం

# గుంటూరు కారం స్పెషల్ స్క్రీనింగ్



సూపర్ స్టార్ మహేష్‌బాబు కుమార్తె సితార ఘట్టమనేని అందరి మన సులు గెలుచుకునే గొప్ప పని చేసింది. చీర్స్ ఫౌండేషన్లోని అనాథ పిల్లల కోసం, సంక్రాంతి కానుకగా విడుదలైన తన తండ్రి తాజా చిత్రం గుంటూరు కారం ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించింది. మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో ఏఎంబీ సినిమాస్లో ఈ కార్యక్రమం జరిగింది. చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని పసి హృదయాలకు సినిమాటిక్ ట్రీట్‌ను అందిస్తూ ఏఎంబీ సినిమాల్లో అద్భుత సాయంత్రం ఆవిష్కృతమైంది. పిల్లలతో పాటు, వారి సంరక్షకులు కూడా మహేష్ బాబు నటించిన తాజా చిత్రం గుంటూరు కారం యొక్క ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సితార ఘట్టమనేని, తన సహజ సిద్ధమైన ఆకర్షణతో, పిల్లలందరూ ప్రత్యేకంగా భావించేలా మరియు సినిమా వేడుకలో భాగమయ్యేలా అద్భుతంగా హోస్ట్ చేసింది. పిల్లల ఆనందం మరియు ఉత్సాహం వేడుకకు అదనపు ఆకర్షణగా నిలిచాయి. మహేష్ బాబు ఫౌండేషన్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం వెండితెర వెలుపల ఆనం దాన్ని పంచా లనే ఘట్టమనేని కుటుంబం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపే అవకాశం రావడం పట్ల సూపర్ స్టార్ మహేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు.


# కెప్టెన్ మిల్లర్ అందరినీ అలరిస్తుంది



తమిళనాట భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' జనవరి 26న తెలుగులో విడుదల కానుంది. సత్య జ్యోతి ఫిలింస్ నిర్మించిన ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్స్ తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ 'కెప్టెన్ మిల్లర్' విశేషాలని పంచుకున్నారు. కెప్టెన్ మిల్లర్ గురించిన ఆలోచన 10 సంవత్సరాల క్రితం వచ్చింది. బ్రిటీష్ ఆర్మీలో భారతీయ సైనికుడిపై సినిమా తీయాలనేది ఆ ఆలోచన. స్క్రిప్టు పని చేయడం ప్రారంభించాను. అలా కెప్టన్ మిల్లర్ ప్రారంభమైంది. లేదు! స్క్రిప్ట్‌ని పూర్తి చేసిన తర్వాత, కెప్టెన్ మిల్లర్ పాత్రకు న్యాయం చేయడానికి ధనుష్ సరిగ్గా సరిపోతారని భావించాను. అతనిని సంప్రదించాము. ధనుష్ గారికి కథ చాలా నచ్చింది. కెప్టన్ మిల్లర్‌గా అద్భుతమైన నటన కనపరిచారు. ధనుష్ అద్భుతమైన నటుడు, సూపర్ స్టార్. అతను ఎలాంటి పాత్రనైనా చేయగలడు. అతనితో పని చేయడం అద్భుతమైన అనుభవం, ఈ జర్నీలో ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. అతని నుంచి నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయి. ఇది చాలా ఎమోషనల్ కథ, చిత్రంలో 40% మాత్రమే యాక్షన్ ఉంది. మిగిలినది పాత్ర యొక్క ప్రయాణం గురించి వ్యూర్ డ్రామా. ప్రేక్షకులు పాత్రలకు, కథకు చాలా బాగా రిలేట్ అవుతారు. ఈ చిత్రం ఒక సమిష్టి తారా గణాన్ని కలిగి ఉంది, ప్రతి యాక్టర్ కెప్టెన్ మిల్లర్ కథలో సంక్లిష్టంగా అల్లిన అద్భుతమైన నటనను ప్రదర్శిస్తారు. ప్రేక్షకులు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ లని చూడబోతున్నారు, ప్రతి ఒక్కరూ తమ పాత్రలలో ఒదిగిపోయారు.

# బాల రాముని దివ్యాశిస్సులతో అరి

ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషమారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా అరి. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. అరి సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇవాళ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవంగా బాల రాముని దివ్యాశిస్సులతో ఈ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటించిన సూర్య పురిమెట్ల క్యారెక్టర్ ను ఇంట్రడ్యూస్ చేశారు. సూర్య పురిమెట్ల క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ ఆకట్టుకుంటోంది. అరి సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. అరి మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. అరి సినిమా హిందీ రీమేక్ పై బాలీవుడ్ స్టార్ హీరో అభిషేక్ బచ్చన్ ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. అరి రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా మూవీ టీమ్ అనౌన్స్ చేయనుంది.



# ఫిబ్రవరి 23న ఇంటి నెం 13




హారర్ చిత్రాల్లో ఓ కొత్త ట్రెండ్ని క్రియేట్ చేసిన చిత్రం కాలింగ్ బెల్. ఈ చిత్రం విజయం సాధించి దర్శకుడు పన్నా రాయల్కు మంచి పేరు తెచ్చింది. అదే స్ఫూర్తితో చేసిన రెండో సినిమా రాక్షసి కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు మూడో సినిమాగా దర్శకుడు పన్నా రాయల్ రూపొందించిన మరో హారర్ అండ్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంటి నెం.13 ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండే ఈ సినిమాను హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో రూపొందించడం విశేషం. ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్ విడుదలై ఆడియన్స్లో సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ఈమధ్యకాలంలో చక్కని హారర్ థ్రిల్లర్స్ రాలేదు. దాన్ని భర్తీ చేస్తూ ఇప్పుడు ఇంటి నెం.13 ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. షూటింగ్ పూర్తి చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఫిబ్రవరి 23న విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమా విశేషాలను చిత్ర దర్శకుడు పన్నా రాయల్ తెలియజేస్తూ ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇచ్చే సినిమా ఇది. ఇప్పటివరకు సస్పెన్స్ థ్రిల్లర్స్ చాలా వచ్చాయి. కానీ, ఈ సినిమాలోని యునీక్ పాయింట్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేస్తుంది. ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్కి గూస్‌బంప్స్ గ్యారెంటీ. ఇప్పటి వరకు తెలుగు ఆడియన్స్ చూడని విధంగా ఈ మిస్టీరియస్ థ్రిలర్‌ని రూపొందించడం జరిగింది. ఈ జోనర్‌లో డెఫినెట్‌గా ఇంటి నెం.13 ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుం దని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# బూట్ కట్ బాలరాజు ప్రేక్షకులని గొప్పగా అలరిస్తుంది



బిగ్బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్ లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్ కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పాటలు, టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బూట్ కట్ బాలరాజు ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాలటుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. హీరో సోహెల్ మాట్లాడుతూ.. మా బిగ్ బాస్ ఫ్యామిలీ అందరికీ ధన్యవాదాలు. విజయ్ గారు లాంటి వారు వచ్చి సపోర్ట్ చేయడం చాలా అనందంగా వుంది. నేను బిగ్ బాస్ నుంచి బయటికి రాగానే నాతో సినిమా చేస్తానని చెప్పారు పాషా భాయ్. ఆయన సాధారణమైన వ్యక్తే. చాలా హార్డ్ వర్క్ చేసిన ప్యాషన్ తో సినిమాని పూర్తి చేశాం.

# రామం రాఘవం ఫస్ట్ లుక్



స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పోల వరపు నిర్మాణంలో ప్రొడక్షన్ నెంబర్1గా తెరకెక్కుతున్న ద్విభాష చిత్రానికి రామంరాఘవం టైటిల్‌ను ఖరారు చేశారు. జనవరి 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా రామం రాఘవం ఫస్ట్ లుక్‌ను ఇరవై రెండు మంది సినీ ప్రముఖుల చేతుల మీదుగా విడుదల చేసి చిత్రం పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేసి అభినందనలు తెలియ జేశారు.. నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న ఈ సిని మాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తు న్నారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో తండ్రి కొడుకులుగా సముద్రఖని , ధనరాజ్ డైనమిక్‌గా కనిపిస్తున్నారు. ఇంటెన్స్‌తో కూడిన పోస్టర్‌కు విశేష స్పం దన లభిస్తోంది. ఇదివరకు ఎప్పుడూ చూడని ఒక తండ్రి కొడుకుల కథను అద్భుతంగా తెరమీద ఆవిష్కరిస్తున్నామని దర్శకుడు ధనరాజ్ కొరనాని తెలిపారు.. ఈ సినిమాలో మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృథ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానా కథ.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.